విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

ఆదివారం 20 జూలై 2025 | 8 పేజీలు

పేదలకు అండ ఎర్రజెండా

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-తాడికొండ : పేదలకు అండ ఎర్రజెండా మాత్రమేనని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామ సీపీఐ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ 23వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ పుట్టుక, దాని ప్రాధాన్యత, విశిష్టత, బాధ్యతల గురించి వివరించారు. కమ్యూనిస్టులకు కంచుకోట పొన్నెకల్లు గ్రామం అని కొనియాడారు. స్వతంత్ర పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమన్నారు. ప్రపంచంలోనే గొప్ప ఆదరణ పొందిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. గ్రామాలలో పార్టీ బలపడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గుంటూరు, విజయవాడ నగరాల మధ్య అమరావతి రాజధాని ఉండాలని సీపీఐ కోరిందని గుర్తుచేశారు. అమరావతి రాజధాని కోసం సీపీఐ అనేక పోరాటాలు చేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియంతృత్వ పాలనతో రాజధాని అభివృద్ధి కుంటుపడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి రాజధానిని అభివృద్ధి చేసిన తర్వాత రెండో విడత భూసమీకరణకు వెళ్లాలని సూచించారు. అగ్రిగోల్డ్, పున్నమ్మ చెరువు పోరాటాలు గురించి వివరించారు. పెట్టుబడిదారులు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడంతో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గాంధీని చంపిన గాడ్సేకు ఉత్తంప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గుడి కట్టడం ఏమిటని ప్రశ్నించారు. మతోన్మాద దాడులను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మతోన్మాద దాడులు పెరిగాయన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే కుట్ర బీజేపీ చేస్తుందని మిగతా 2 లో ...

సమాజంలో అసమానతలను రూపుమాపేందుకే

సీపీఐ పోరాటం

- పేదల పక్షాన పోరాడేది కమ్యునిస్టు పార్టీనే
- సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర - చిలకలూరిపేట : పేద ప్రజలు, కార్మికులు, అణగారిన వర్గాల వారి కోసం అండగా నిలిచే పార్టీ సీపీఐ అని ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్ చెప్పారు. మండలంలోని వేలూరు గ్రామంలో సీపీఐ 20వ గ్రామ మహాసభను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు, ప్రజల పక్షాన ఎర్రజెండా పోరాడుతుందని వివరించారు. నిరంతరం పేద, బడుగు, బలహీన వర్గాలు, కార్మిక కర్షకుల కోసం నేటికీ అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలో సభ్యులమై ఉండడం మన యొక్క గర్వకారణం అని,ప్రతి ఒక్కరూ కమ్యూనిస్టులుగా సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయం దురాక్రమణలపై పోరాటం చేయాలని, అప్పుడే నిజమైన కమ్యూనిస్టుని తెలియ మిగతా 2 లో ...

ప్లాస్టిక్ కాలుష్య నివారణకు సహకరించాలి

కలెక్టర్ డికె. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : నగరంలోని బ్రహ్మపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ సైకిల్ మీద పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బాగా పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన 10 సూత్రాల్లో ఉందన్నారు. ఎక్కడ పడితే అక్కడ వాడిపడేసే ప్లాస్టిక్ క్యారీ సంచులు, ప్లాస్టిక్ కప్పుల వాడకం ఎక్కువవుతున్నందున మానవ మనుగడకు పర్యావరణానికి కలిగే ముప్పును గుర్తుంచుకొని ప్రజలు ప్రత్యామ్నాయంగా మనం మన ఇంటి వద్ద నుండి చేతి గుడ్డ సంచిని తీసుకెళ్లే పాతకాలపు అలవాటును మరల పాటించే విధానం తో మార్పు రావాలని, దీంతో ప్లాస్టిక్ వాడకం తగ్గిపోతుందన్నారు. తద్వారా మురుగు కాలువల్లో నీరు కూడా సజావుగా ప్రవహిస్తుందన్నారు. ఇకపై ప్రజలు ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ ను వినియోగించరాదనే గట్టి నిర్ణయం తీసుకోవాలన్నారు. నగరంలో నిపారిశుద్ధ్య కార్మికులు మన చుట్టు ఉన్న పరిసరాలను ఎంతో అంకితభావంతో పరిశుభ్రం చేస్తున్నారని, వారికి మనం ఎంతో రుణపడి ఉన్నామని, వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలో పారిశుద్ధ్య కార్మికులు రోజు వస్తున్నారా, తడిపొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పిస్తున్నారా అనే విషయాలపై ఆరా తీయడం జరుగుతుందని, బాగా పనిచేస్తున్న కార్మికులను సన్మానించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డీకే. బాలాజీ వెంట మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

‘వేదాద్రి ఎత్తిపోతల’ను వెంటనే ప్రారంభించాలి

- పోలంపల్లి డ్యాం పూర్తి చేయాలి
- ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర - నందిగామ : ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ)ని బలోపేతం చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలంతా సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ సూచించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ద్వితీయ మహాసభ స్థానిక రైతుపేట సెంటర్ లో సిపిఐ కార్యాలయం చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సిపిఐ నియోజకవర్గ ద్వితీయ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు బొలుసుపాటి రాంబాబు ఆవిష్కరించారు. దివంగత సూర్యదేవర నాగేశ్వరరావు విగ్రహానికి సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్నీడి యలమందరావు, చుండూరు సుబ్బారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభా కార్యక్రమం ప్రారంభంలో ఇటీవల దివంగతులైన వారికి సంతాపాన్ని ప్రకటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జిల్లా -మిగతా 2 లో ...

సీపీఐ నగర కార్యదర్శిగా జి. కోటేశ్వరరావు

- సమస్యలపై పోరాటాలతో ప్రజలకు చేరువవుతాం
- రాబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో బలమైన పోటీకి సిద్ధం...
- పార్టీ పూర్వ వైభవానికి పటిష్ట ప్రణాళికలు

విశాలాంధ్ర - విజయవాడ : సీపీఐ విజయవాడ నగర సమితి కార్యదర్శిగా మరోసారి జి కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 16,17 తేదీలలో నగరంలో జరిగిన 24వ మహాసభలు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. ప్రతి మూడు సంవత్సరాలకు జరిగే మహాసభలలో నూతన కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోంది. రెండవ రోజు జరిగిన ప్రతినిధుల సమావేశంలో సుదర్ఘీ చర్చలు అనంతరం 91 మందితో నూతన కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. 21 మందితో నగర సమితి కార్యవర్గాన్ని, ఏడుగురిని ఆహ్వానితులుగాను, 11మందితో ఏర్పాటైన కార్యదర్శి వర్గంలో సహాయ కార్యదర్శులుగా లంకా దుర్గా రావు, నక్కా వీరభద్ర రావును ఎన్నుకున్నారు. ఈసందర్భంగా దాసరి భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ పూర్వవైభవానికి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తామని ప్రకటించారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలకు ఇప్పటినుండే సమాయత్తం అయ్యి బలమైన పోటీ ఇచ్చేందుకు కృషి చేస్తామని, అధికారం దిశగా పనిచేస్తా -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

అండ ఎర్రజెండా

మండిపడ్డారు. ఆగస్టు నాలుగు, ఐదు తేదీలలో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. పెట్రోల్ రూ.70, డీజిల్ రూ.60, గ్యాస్ రూ.500లకు ఇవ్వాలని, అలాగే పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ రూ.4000లను రూ.6000లకు పెంచాలని, త్వరితగతిన రాజధాని రైతులకు కౌలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సభ్యులుగా 21 మందిని, కార్యవర్గ సభ్యులుగా 11 మందిని ఎన్నుకోవడం జరిగింది. అలాగే తాడికొండ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శిగా ముప్పాళ్ళ శివశంకర్ రావును రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరాపట్నం రామకృష్ణ, ఆరేటి రామారావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, జిల్లా నాయకులు జీవీ రాజు, గ్రామ కార్యదర్శి రామినేని రామారావు, రేపూడి శ్రీనివాసరావు, గుర్రంకొండ సత్యానందం, తోకల అనురాధ, తోకల జయమ్మ, ఖమ్మంపాడు దేవుని దయ, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ పోరాటం

జేశారు. కార్మికులు కర్షకులు హక్కుల గూర్చి పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. దేశం కోసం, దేశ ప్రజల కోసం జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను భారతకమ్యూనిస్టు పార్టీ ముందుండి నడిపిందని, పెట్టుబడిదారి విధానానికి, దోపిడీకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతోందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ప్రతి మూడేళ్లకు ఒకసారి కమ్యూనిస్టు పార్టీ మహాసభలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దీనిలో భాగంగా శాఖ, మండల, జిల్లా మహాసభలు జరుపుకుంటామన్నారు. ఇప్పటికే జిల్లాల్లోని శాఖలు మండల పట్టణ నియోజక వర్గ జిల్లాల మహాసభలు కొన్ని పూర్తి అయ్యాయని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ కార్యదర్శిగా ఎలికా శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా ఉట్ల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, ఇన్‌చార్జి సహాయ కార్యదర్శి ధనరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, సర్పంచ్ తిరుపతయ్య, నాయకులు కందిమళ్ల వెంకటేశ్వర్లు, , బొంత సుబ్బారావు, బొంత కోటేశ్వరరావు, చౌటుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్‌లు ప్రదానం

విశాలాంధ్ర - విజయవాడ: రాష్ట్రంలోని పలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులకు ఏరీస్ అగ్రో లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో భూసార శిక్షణా తరగతులను ప్రారంభించింది. విద్యార్థులు రైతుల పొలాలు నుండి మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్ష కేంద్రాలలో ప్రాక్టికల్ అవగాహనతో కూడిన శిక్షణ పొందారు. ఈ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు గుంటూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో నారాయణ భరత్ గుప్తా చేతుల మీదుగా శిక్షణ పూర్తి చేసిన విద్యార్థుల సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ జయప్రదీప్ సుబ్రమణియన్, ఏరియా ఇన్‌చార్జి ఎన్వి రత్తయ్య, ప్రిన్సిపాల్‌జ్యోత్స్నకుమారి,అధ్యాపకులు పాల్గొన్నారు.

పటిష్ట ప్రణాళికలు (మొదటిపేజీ తరువాయి)

మని పేర్కొన్నారు. ముఖ్యంగా నగరంలోని కొండ ప్రాంతంలోని రెవెన్యూ ఇళ్ల పట్టాలకు నామమాత్రపు ధరకు రిజిస్ట్రేషన్స్ చేయాలని, బుడమేరు వరద ముంపు కల్పించేందుకు ఆపరేషన్ బుడమేరు అమలు చేయాలని, పెరిగిన ట్రాఫిక్ నేపథ్యంలో అవసరమైన ప్రదేశాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, ఫ్లై ఓవర్ ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యంగా సింగనగర్, పాయ కాపురం, కండ్రిక ప్రాంతాలలో తరచూ ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు రెండో ఫ్లై ఓవర్, కృష్ణలంక, భ్రమరాంభాపురం ప్రాంతాల్లో అండర్ పాస్ టెర్మినల్స్ నిర్మాణం ద్వారా ట్రాఫిక్ నియంత్రించాలి నిర్మాణం చేపట్టాలని, పాత బస్టీలోని పైక్ రాజా హాస్పిటల్ను 100 పడకల స్థాయికి పెంచి అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని, విద్యుత్తు సంస్కరణల పేరుతో ప్రజలపై భారాలను మోపుతున్న విద్యుత్తు సర్దుబాటు చార్జీలను, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలమేరకు నగరాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్ల ఇళ్ల స్థలం కేటాయించి అందలి ఇళ్ల నిర్మాణానికి 5 లక్షలు కేటాయించి ఇల్లు లేని పేదలకు సొంత ఇంటికల నెరవేర్చాలని, కార్మికుల హక్కు లను కాలరాస్తూ బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న క్లెయింలను తక్షణమే మంజూరు చేసి కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీ లను నెరవేర్చాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు 7 వ పే కమిషన్ సిపార్సులను అనుగుణంగా కనీస వేతనం 26000 లుగా అమలు చేయాలి. మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు, ఇంజినీరింగ్ కార్మికులకు, పార్కు కార్మికులకు సుప్రీం కోర్టు ఆదేశాలమేరకు సమాన పనికి సమాన వేతనంగా 26000 ఇవ్వాలని 24వ మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానించినట్టు తెలిపారు.

వెంటనే ప్రారంభించాలి

కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ నందిగామ ప్రాంతానికి ఎంతో ఘన చరిత్ర ఉందని ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉమ్మడి నందిగామ ప్రాంతంలో జగ్గయ్యపేట నియోజకవర్గం మొట్టమొదటి శాసన సభ్యులుగా పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించటం సిపిఐ పార్టీకి గర్వకారణం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ అనేక ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాల మెడలు వంచి ప్రజల అభివృద్ధి కోసం పాటు పడిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దుర్మార్గపు ఆలోచన వల్లనే దేశంలోని ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. జాతి సమగ్రత సమైక్యత కోసం పాటు పడ కుండా మోడీ చేతిలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు కీలుబొమ్మలు గా మారారని ఆరోపించారు. గతంలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టిందని చెప్పిన మంత్రి లోకేష్ నేడు అవే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడం అన్యాయం అన్నారు. చంద్రబాబు పవనులు ప్రజలపై పెనుభారం మోపుతున్నారని తెలిపారు. జగ్గయ్య పేట నియోజకవర్గంలో కూడా ఇసుక,మట్టి,రేషన్ బియ్యం మాఫియా విచ్చలవిడిగా కొనసాగుతుందని దానిపై త్వరలోనే ఒక కార్యాచరణ రూపొందించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. జగ్గయ్యపేట పట్టణంలో దీర్ఘకాలంగా నెలకొని ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ కారిడార్ ప్యాసింజర్ రైల్వే స్టేషన్ డంపింగ్ యార్డ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆగస్టు ఒకటి రెండు తేదీలలో జగ్గయ్య పేటలో జరగనున్న ఎన్టీఆర్ జిల్లా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో వేలాది మంది ప్రజలు హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు,సిపిఐ సీనియర్ నాయకులు మన్నెం నారాయణ రావు, సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ,ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లిడి యలమందరావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిద్, కట్టా చామంతి, హనుమంతురావు, మహ్మద్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో కాలవపూడిక పనులు

విశాలాంధ్ర – కూచిపూడి : నిమ్మకూరు ఛానల్ కింద మొవ్వ మండలంలోని చినముత్తేవి చక్రధర కాలనీకి దగ్గరలోనిపంట కాలువ పూడిపోవడంతో దిగువ పొలాలకు సాగునీరు రా(లే)క ఇబ్బందులు పడుతున్న రైతులు తమ ఇబ్బందులను పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వరల కుమార్ రాజా దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వారి ఇబ్బందులను తెలుసుకొని స్పందించటమే కాకుండా అప్పటికప్పుడు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తీసుకొన్న చొరవతో కృష్ణాజిల్లా ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ వల్లూరు పల్లి గణేష్ పర్యవేక్షణలో శనివారం పంటకాలవపూడికలు రైతులు తీయించుకొన్నారు. ఆయకట్టు రైతుల సమస్యను సత్వరమే పరిష్కరించి పొలాలకు నీరు సరఫరా అయ్యేందుకు సహకరించటంతో మండల తెలుగు దేశం పార్టీ కార్యదర్శి వీరంకి తులసీదాస్ నేతృత్వంలో రైతులు క్రొవిసూర్యనారాయణ, అందే ధర్మారావు, భోగాది వెంకటేశ్వరరావు, రావూరి రమేష్, కొలంటికిషోర్, ఉగాది నాగ నాంచారయ్య, క్రోవి సాయి, భోగాది నాగేశ్వరరావు (టిడిపి నేత), జన సైనికుడు చెన్నకేశవఎమ్మెల్యే కుమార్ రాజా, ప్రాజెక్టు వైస్ చైర్మన్ వల్లూరుపల్లిగణేష్ , జనసేన పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

బదిలీ ఉద్యోగులకు సన్మానం

విశాలాంధ్ర – పెడన : ఉద్యోగుల సాధారణ బదిలీలలో భాగంగా పెడన మండల పరిధిలో గ్రామ సర్వేయర్లుగా 17 మంది విధులు నిర్వహిస్తున్న 14 మంది బదిలీ కాగా 3 మంది అదే మండలంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కూనపరెడ్డి అనిల్ కుమార్, మండల సర్వేయర్ ఏసుదాసు ఆధ్వర్యంలో గ్రామ సర్వేయర్లకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ మాట్లాడుతూ...బదిలీపై వెళ్లే ఉద్యోగులు ఇంతకు ముందు చేసిన సేవలను గుర్తించి, వారిని అభినందించారు. ఈ విధమైన సన్మానం పొందడం ద్వారా ఉద్యోగులు మరింత ఉత్సాహంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రసంగం అనంతరం పూలమాలలు, శాలువాలతో వారిని సన్మానించి, జ్ఞాపికలు అందజేస్తూ ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఈడే విజయలక్ష్మి, రీ సర్వే డీటీ సాల్మా, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా లంకా గోవిందరాజులు ఎన్నిక

విశాలాంధ్ర – విజయవాడ : అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా విజయవాడ నగరానికి చెందిన లంకా గోవిందరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోలులో జరిగిన ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమావేశాల్లో ఈ ఎన్నిక జరిగింది. విజయ వాడ నగర మాజీ మేయర్ లంకా గోవిందరాజులు కుటుంబం నుండి కమ్యూనిస్టు పార్టీ భావజాలంతో విద్యార్థి దశలోనే వామపక్ష ఉద్యమం వైపు ఆకర్షితులై యువజన సమాఖ్య నగర కార్యదర్శిగా పలు సమస్యలపై నిరుద్యోగ సమస్యల మీద అలుపెరగని పోరాటం చేస్తున్న గోవిందరాజులని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల నగరంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు. తన మీద నమ్మకంతో ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్నటువంటి రోజుల్లో విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు, యువజన సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తానని యువజన సమాఖ్యా బలోపేతానికి కృషి చేస్తానని గోవిందరాజులు ప్రకటించారు.

వంశీ రామరాజుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ 19 : కవిగా, రచయితగా, నటునిగా, దర్శకుని గా, సాంస్కృతిక సామాజిక కార్యక్రమాల నిర్వాహకునిగా వంశీ రామరాజు సంగీత సాహిత్యాలకు అందించిన సేవలు నిరుపమానమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శారదా కళా సమితి ఆధ్వర్యంలో వంశీ, వేగేస్న వ్యవస్థాపకులు డాక్టర్ వంశీ రామరాజు, మెగా రచయిత్రి డాక్టర్ తెన్నేటి సుధా దేవిలకు శనివారం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై వివాహ స్వర్ణోత్సవ వేడుక జరిగింది. సమితి సహాయ కార్యదర్శి కొనకళ్ళ విద్యాధరరావు, లీలాకృష్ణ మనోహరిలు సన్మాన కర్తలుగా వ్యవహరించి రజత పాత్రను సమర్పించారు. సభకు కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దోగిపర్తి శంకరరావు సభాధ్యక్షునిగా వ్యవహరించగా ముఖ్య అతిథిగా శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, గౌరవ అతిథులుగా డాక్టర్ ఎంసి దాస్, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ రావి శారద తదితరులు మాట్లాడుతూ అటువంటి వ్యక్తులను సత్కరించుకోవడం ఎంతో సముచితమని అన్నారు. సమితి కన్వీనర్ ఎంఆర్ఎస్ ప్రకాశ రావు సభ నిర్వహణ చేయగా కోశాధికారి కార్య దర్శులు గోళ్ళ రామచంద్రరావు, వివికె నరసింహారావు తదితర సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఖచ్చితంగా నిషేధించాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర- విజయవాడ కార్పొరేషన్ : సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ని కచ్చితంగా నిషేధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. స్థానిక సత్యనారాయణ పురంలోని జోనల్ కార్యాలయంలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో 4,589 నగరాలు పాల్గొంటే దానిలో మిలియన్ ప్లస్ నగరాల జాబితాలో విజయవాడకు స్వచ్ఛత సూపర్ లీగ్ సిటీగా ఎంపికవడానికి చాలా సంతోషంగా ఉందని, నగరానికి గార్బేజ్ ఫ్రీ సిటీలో 7 స్టార్ అవార్డు రావడం విజయవాడ నగర ప్రజలు, ప్రతినిధులు అధికారులు ప్రతి ఒక్కరి కృషితో ఇది సాధ్యపడిందని, 120 మైక్రాల కన్నా తక్కువ పరిమాణం గల సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్‌ను నిషేధిద్దామని, మొదటిగా ప్రభుత్వ కార్యాలయాలు నుండి మొదలుపెట్టి స్కూల్స్, కాలేజీలు, అన్నిట్లోనూ ప్రజల సహకారంతో విధిగా ప్లాస్టిక్ బ్యాన్ నిర్వహించాలని, దాని వల్ల వచ్చే అనర్థాలు కూడా తెలిపారు. ఒక ప్లాస్టిక్ కవర్ అంతం అవడానికి సుమారు 400 సంవత్సరాలు కాలం పడుతుందని, వాటి బదులు క్లాత్ బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్స్ దానికి ప్రత్యామ్నాయమైన బయో డీగ్రేడబుల్ మెటీరియల్స్ వాడాలన్నారు. సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ బ్యాన్ కఠినంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 33 డివిజన్ కార్పొరేటర్ శర్వాణిమూర్తి, అడిషనల్ కమిషనర్ చంద్ర శేఖర్, సీఎం హోహెచ్ డాక్టర్ అర్జునరావు, ఎస్ఈలు సత్య కుమారి, సత్యనారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్, హెల్త్ ఆఫీ సర్ డాక్టర్ బాబు శ్రీనివాసన్, డిడి హెచ్.చంద్రశేఖర్, వర్తక సంఘం ప్రెసిడెంట్ గోపాలకృష్ణ, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, సిడిఓ జగదీశ్వరి, ఎస్ఎస్ శివరాంప్రసాద్, సలీం, సిబ్బంది పాల్గొన్నారు.

కొమ్మారెడ్డి స్కూల్‌లో యల్లో డే వేడుకలు

విశాలాంధ్ర - బంటుమిల్లి : స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ ఆవరణలో యెల్లోడేను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ కెజి, యుకెజి విద్యార్ధులు పసుపు రంగు దుస్తులలో, వినూత్న వస్త్రధారణలో స్కూల్‌కు వచ్చారు. పసుపు రంగు బెలూన్లతో తరగతి గదులను అలంకరించారు. విద్యార్థులు నిర్వహించిన పసుపు రంగులో లభించే వివిధ రకాల కూరగాయలు, పండ్లు, పసుపు రంగులో లభించే వివిధ రకాల ఆహార పదార్థాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ పసుపు రంగు శుభ సూచకమని, ఏ శుభ కార్యక్రమం మొదలు పెట్టిన భారతీయ సాంప్రదాయం ప్రకారం పసుపుతో ప్రారంభిస్తామని, ఈ కార్యక్రమం ప్రీ-ప్రైమరీ ఇంచార్జ్ పి. వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ, కరెస్పొండెంట్ కె. యస్. వి. జి. శోభ, డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరిణి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసరావు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ఇంటింటికి సుపరిపాలన'

విశాలాంధ్ర - గుడివాడ : కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాక పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం పట్టణంలోని 27,4,7 వార్డుల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అయన మాట్లాడుతూ ఏడాది కూటమి పాలనలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, ఆరు లక్షల మందికి ఉద్యోగాలొచ్చే అవకాశం ఉందనీ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు, తెలుగు యువత, తెలుగు మహిళ, పార్టీ అనుబంధం విభాగాల నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గన్నవరం : క్షయ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా టీబీ ముక్త భారత అభియాన్ ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపెయిన్ కార్యక్రమం పై ప్రజలకు క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డా శ్రీదేవి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డెవలప్మెంట్ ఇన్చార్జి ప్రసాద్, టీబీ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఇది ఒక అంటు వ్యాధి అని, ఏ ఒక్క లక్షణం కనిపించిన స్థానిక గన్నవరం గవర్నమెంట్ హాస్పిటల్లోని ల్యాబ్‌లో ఉచిత కఫ్లపరీక్ష ద్వారా వ్యాధి నిర్ధారణ చేసుకుని పూర్తి కాల చికిత్స ఆరు నెలల పాటు నాలుగు రకాల మందులతో పూర్తిగా వ్యాధిని తగ్గించవచ్చు. వ్యాధిగ్రస్తునకు ఆరు నెలల మందులతో పాటు నిక్షయ పోషణ యోజన కింద ప్రభుత్వం నెలకు ?1000 చొప్పున ఆరు నెలలు పాటు 6000 రూపాయలు మంచి పోషకాహారం నిమిత్తం వ్యాధి తొందరగా తగ్గే విధంగా సహకరించుట కోసం ప్రభుత్వం ఏర్పాటు చేశారన్నారు.

వీఎంసీ ప్రజారోగ్య సిబ్బందికి సీఎం అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వ ర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా తిరుపతిలో నిర్వ హించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజారోగ్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్‌లో 2024 స్వచ్ సర్వేక్షన్‌లో అవార్డులు గెలుపొందిన నగరాలకు, అందులో ఒకటైన విజయ వాడకు ముఖ్యమంత్రి అవార్డు అందజేసి ప్రజారోగ్య సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ డి.సోమ రాజు, శానిటరీ మేస్త్రి జే.రమేష్, పీహెచ్ వర్కర్ చాణిక్యకు పురస్కారం అందజేసి అభినందించారు.

ఏపీపీఎస్సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు తన చాంబర్ లో ఏపిపిఎస్సీ, పోలీసు, మెడికల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో జిల్లా పరిధిలో జూలై 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరుగనున్న పలు లెక్చరర్ పోస్టుల కంప్యూటర్ ఆధారిత పరీక్షల నిర్వహణపై సమీక్షించారు.

ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ, డిగ్రీ, జూనియర్, పాలటెక్నిక్ లెక్చరర్ పోస్టుల భర్తీకి కంప్యూటర్ ఆధారిత పరీక్షలను జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తోందని, మొత్తం 1813 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వివరాలు పెనమలూరు మండలంలోని కానూరు గ్రామంలో అయాన్ డిజిటల్ జోన్, ప్రసాద్ వి. పొట్లూరి సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గంగూరు లోని ధనే కుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మచిలీపట్నం లోని డి ఎం ఎస్ ఎస్ వి హెచ్ ఇంజనీరింగ్ కళాశా లలో ఉదయం 9. 30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వివిధ సెషన్ల వారీగా పరీ క్షలు జరుగుతాయ న్నారు. పరీక్ష రాసే అభ్యర్థులే కాకుండా ఇన్విజిలేటర్లు కూడా పరీక్ష హాలులోకి ఎలాంటి సెల్‌ఫోన్లు, స్మార్ వాచ్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని, వాటిని పరీక్ష కేంద్రం వెలుపల ఏర్పాటు చేసిన కౌంటర్లో ఉండే విధంగా చూడాలన్నారు. ఆయా కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్లు ఆరోగ్యరాణి, విజయలక్ష్మీ, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై కిషోర్, వైద్య, ఆరోగ్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర - బంటుమిల్లి : వాడి పడేసే ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషిచేసి భావితరాల వారికి స్వచ్చమైన వాతవరణాన్ని అందిద్దామని బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ అధికారి నీరజాక్షి పిలుపునిచ్చారు. శనివారం ఎంపిడిఓ నీరజాక్షి ,ఇఓపిఆర్డీ శైలజా కుమారి ,బంటుమిల్లి గ్రామ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు ,బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి పవన్ కుమార్ ,అంగన్వాడీ కార్యకర్తలు ,వైద్యసిబ్బంది ,విద్యార్థులు కలిసి బంటుమిల్లి గ్రామంలో అన్ని వ్యాపార సంస్థల వద్దకు వెళ్ళి ప్లాస్టిక్ కవర్లు వాడవద్దు పేపర్ కవర్లను మాత్రమే వాడాలని వ్యాపారస్తులకు వివరిస్తూ వారి వద్దనున్న ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు . స్థానిక అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వ హించి ప్లాస్టిక్ కవర్లవల్ల పర్యా వరణానికి జరుగు విపత్తుల గురించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 3 వ శనివారం స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించిందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రకటించిన 10 సూత్రాల్లో స్వచ్చాంధ్ర కార్యక్రమం కూడా ఉందన్నారు. ప్లాస్టిక్ క్యారీ సంచులు ప్లాస్టిక్ కప్పులు వాడకం ఎక్కువ అవుతుందన్నారు. ఇకనైనా ప్రజలు రాబోయే మానవుల మనుగడకు పర్యావరణానికి కలిగే ముప్పు ను గుర్తుంచుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనం మన ఇం టి నుండి చేతి గుడ్డ సంచిని తీసుకెళ్లే పాతకాలపు అల వాటును మరలపాటించేవిధంగా మార్పు రావాలన్నారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కూచిపూడి : కృష్ణజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచనలతో శనివారం మొవ్వ మండలం కూచిపూడిలోని రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 22 మంది శిబిరంలో పాల్గొని రక్తాన్ని అందించారు. కృష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాఖ మరియు మొవ్వ మండల రెడ్ క్రాస్ సొసైటీ లా సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మొవ్వ మండల తహసిల్దార్ కే. మస్తాన్ ప్రారంభించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివప్రసాద్ చే పరీక్షలు జరిపి అనంతరం రక్తదానం ఈకార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి కొండపల్లి రాం బాలాజీ, మేనేజింగ్ కమిటీ మెంబర్ కొత్తగుండు రమేష్, జిల్లా కార్యదర్శిభవిరి శంకర్నాథ్, మొవ్వ సబ్ బ్రాంచ్ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ దోనేపూడి శివరామయ్య, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జె హనుమకుమార్, బిహెచ్.వి ఆర్ ఎస్. సాయి, డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ .రఘురామ్, ఆర్ ఐ.ఏ. విజయ దుర్గ ఆర్ ఐ, మొవ్వ సబ్ బ్రాంచ్ రెడ్ క్రాస్ మెంబర్స్ పి రమేష్, ఎం కామేశ్వరరావు, జి.వెంకట రమణ, సిలికాన్ ఆంధ్ర పేషెంట్స్ రిలేషన్ ఆఫీసర్ నిమ్మగడ్డ సత్య ప్రకాష్ , డిస్టిక్ కోఆర్డినేటర్ హరికృష్ణ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది వీఆర్వోలుకెపినెహ్రూ, రవి పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర - పమిడిముక్కల : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరవేర్చుతున్నారని గ్రామాలను అభివృద్ధి చేయటమే కూటమి లక్ష్యమని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. చోరగుడిలో పల్లె నిద్ర చేశారు. చోరగుడి లో ప్రగతిపథంలో పామర్రు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికి అందరి సహకారం అవసరమని వర్ల అన్నారు. మండల స్థాయి అధికారులుతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాస రావు సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి కతిక నాగేశ్వరరావు అబ్బాస్ ఎంపిడిఓ సీతారామ రాజుఎంఆర్ఓ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా మహమ్మద్ బాజీ

విశాలాంధ్ర - పమిడిముక్కల: జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ , మానిటరింగ్ కమిటీ సభ్యులుగా తనను కలెక్టర్ బాలాజీ నియమించినట్లు కపిలేశ్వరపురానికి చెందిన న్యాయవాది మహమ్మద్ బాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్, యంపి, ఎంఎల్యే, ఎస్పి గెజి టెడ్ అధికారుల సభ్యులుగా ఉంటారని తన పై నమ్మకం తో బాధ్యత అప్పగించినందుకు తన విధులు నిర్వర్తిస్తూ తన పదవి న్యాయం చేస్తానని తెలిపారు.

ప్లాస్టిక్ వినియోగం మానవాళికి పెనుముప్పు

విశాలాంధ్ర - గుడివాడ : విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకోవడమే కాక, పర్యావరణానికి పెనుముప్పుగా మారుతుందని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమా వేశంలో వారు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిద్దామన్నారు. ఆహార అవసరాలకు ఆకులతో తయారు చేసిన ప్లేట్లు, సహజసిద్ధంగా తయారైన వస్తువులనే వినియోగించాలన్నారు.ముఖ్యంగా మనం మన ఇంటి నుండి చేతి గుడ్డ సంచిని తీసుకెళ్లే పాతకాలపు అలవాటును మరల పాటించే విధంగా చిన్న మార్పు రావాలన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రతి ఒక్కరు గుర్తించి వ్యక్తిగత అవసరాలకు జూట్ సంచులు, స్టీల్, పింగాణి వంటి పాత్రలు, పర్యావరణహితమైన వస్తువులనే వినియోగించాల విజ్ఞప్తి చేశారు. తొలుత ప్లాస్టిక్ నియంత్రణపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి, అధికారులు, సిబ్బంది, విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలసుబ్రమణ్యం, కమిషనర్ ఎస్.మనోహర్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనావు, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్కను తక్షణమే తొలగించాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు వేమూరి రత్నగిరి

విశాలాంధ్ర - ఘంటసాల : మండల కేంద్రమైన దేవరకోట వంతెన వద్ద గుర్రపు డెక్క భారీగా నిలిచిపోవడంతో మురుగునీరు ముందుకు కదిలే పరిస్థితి లేక దేవరకోట రైతులు ఆవేదన చెందుతున్నారని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు వేమూరి రత్నగిరి రావు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లా డుతూ దేవరకోటలో సుమారు 300 ఎకరాల పైచిలుకు ఆయకట్టు పంట పొలాలు ముంపుకు గురవుతాయని తక్షణమే ఈ గుర్రపుడెక్కును తొలగించి రైతుల ఆవేదనను అర్థం చేసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ నామమాత్రపు వర్షానికి ఈ రకంగా పొలాలు ముంపుకు గురైతే, విస్తారమైన వర్షాలకు గ్రామం కూడా మునిగిపోతుందని తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అయిన తో పాటు దేవినేని విజయ్ కుమార్, కొడాలి శ్రీనివాసరావు జనకుల వెంకటేశ్వరరావు తదితర రైతులు పాల్గొన్నారు

నేడు ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికలు

విశాలాంధ్ర - విజయవాడ: ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఈ నెల 20వ తేదీన నగరంలోని సిద్ధార్థ మెడికల్ కాలేజీ నందు జరుగునని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడాలి శేషయ్య తెలిపారు. శనివారం జరిగిన నామినేషన్ల స్వీకరణలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్ని కల ప్రక్రియకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ గిరిబాబు ఎన్నికల అధికారిగా నియమించినట్లు తెలిపారు. 20వ తేదీన నామినేషన్ పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ జరుగుతోందన్నారు, అదేరోజు 3గంటలకు జరిగే జిల్లా సర్వ సభ్య సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథులుగా హాజరు అవుతారని తెలిపారు. ఈ సమావేశంలో వైద్య ఉద్యోగులు సమస్యలు పై చర్చించి సమస్యలు పరిష్కారంకోసం తీర్మానం చేస్తారని, యూనియన్ సభ్యులు, వైద్య ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైసీపీ పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను అరెస్టు

విశాలాంధ్ర - గుడివాడ : వైయస్ఆర్ పార్టీ పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీనును 1టౌన్, రూరల్ సిఐలు శ్రీనివాస్, సోమేశ్వరరావు అరెస్టు చేశారు. శనివారం స్థానిక భాస్కర్ థియేటర్ సమీపంలోని అరపేటలోని వైసిపి వింగ్ అధ్యక్షుడు అడబాల అప్పారావుకు చెందిన స్థలంలో పట్టణ వైసిపి లీడర్లు, కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ ఈ సమావేశానికి పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదని అయినప్పటికి ఫోనులు చేసి సమావేశం ఏర్పాటు చేయవద్దని పట్టణంలో యాక్ట్ 30 అములులో ఉందని చెప్పినప్పటికి పట్టించు కోలేదన్నారు. పైగా పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను పోలీసులపై ఎదురు దాడికి దిగడంతో అరెస్టు చేసినట్లు తెలిపారు.

చలసానికి పుట్టినరోజు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - పెదపారుపూడి : తెలుగు దేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి పుట్టిన రోజు సందర్భంగా అరుంధతి బంధు సంక్షేమ సేవ మండలి రాష్ట్ర అధ్యక్షుడు పెదపూడి కాంతారావు వెంట్రప్రగడ చలసాని స్వగృహంలో పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు శనివారం తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి నాయకులు టిడిపి నాయకులు కూచిపూడి సుబ్బయ్య, పొనుగోటి సత్యనారాయణ, కలపాల కిషోర్, గోగం రామారావు, కనుమూరి ఈశ్వరరావు, పాగోలు కాటంరాజు, మష్ ముక్కు రాంబాబు, సబ్జా శివకుమార్, గొరిపర్తి రవికుమార్, నాగన బోయిన (గద్దె)శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఆసుపత్రిలో సీపీఆర్ పై వర్క్‌షాప్

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : రైల్వే ఆసుపత్రి సిబ్బందికి గుండె సంబంధిత అత్యవసర పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాణాలను రక్షించే నైపుణ్యాలను అందించే సిపిఆర్ అండ్ ఆన్ వర్క్‌షాప్ నిర్వహించారు. కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ చొరవలో భాగంగా శనివారం డివిజనల్ రైల్వే హాస్పిటల్ సెమినార్ హాల్‌లో కార్డియోపల్మోనరీ రిసిసిటేషన్ (సిపిఆర్) -హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ నిర్వహించారు. విజయవాడ డివిజన్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాసు అధ్యక్షతన జరగగా నర్సింగ్, క్లినికల్ సిబ్బందిచ అత్యవసర ప్రతిస్పందన సామర్థ్యాలను పెంపొందించడం, గుండె సంబంధిత అత్యవసర పరిస్థితులపై అవగాహన కల్పించారు. అనస్థీషియాలజిస్ట్,ఫ్యాకల్టీ సభ్యుడు డాక్టర్ ఎ. శివరామ్ మాట్లాడుతూ క్లిష్టమైన సమయాల్లో, ఏమి చేయాలో తెలుసుకోవడం మాత్రమే కాదు, దానిని వేగంగా, సరిగ్గా చేయగలగడం కూడా అంతే ముఖ్యం అన్నారు.క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ విజయ కుమార్ మాట్లాడుతూ అత్యవసర వైద్యంలో తరచుగా నైపుణ్యా లను మెరుగుపరచుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. టెక్నిక్‌లు, ప్రోటో కాల్‌లు అభివృద్ధి చెందుతాయని ఈ వర్క్‌షాప్ జ్ఞానం,చర్య మధ్య అంత రాన్ని తగ్గిస్తుంది. సిపిఆర్ అనేది సాధన లేకుండా మసకబారే నైపుణ్యం,నేటి కార్యక్రమం బృందానికి చాలా అవసరమైన రిఫ్రెషన్‌ను ఇచ్చిందన్నారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి ప్రకాష్ ఈసిజి ఇంటర్‌ప్రెటేషన్ సెషన్‌కు నాయ కత్వం వహించారు, లయ అసాధారణతలను,వాటి క్లినికల్ ఔచిత్యాన్ని గుర్తిం చారు. సిపిఆర్ ద్వారా గుండె సంబంధిత సంఘటనలను ముందస్తుగా గుర్తించడం వల్ల జీవితం,మరణం మధ్య తేడాను గుర్తించవచ్చు. ఈ కార్యక్రమంలో అదనపు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ (అడ్మిన్) డాక్టర్ రవికాంత్ ,ఆరోగ్యం-కుటుంబ సంక్షేమం అదనపు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. జైదీప్ సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ స్వచ్ఛత లీగ్‌లో విజయవాడ రావడం గర్వకారణం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరే షన్ : సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కా రాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా నగరపాలక సంస్థ అందుకోవడం గర్వకారణ మని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక వీఎంసీ ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశం ఆమె మాట్లాడుతూ ఏపీలో 10 లక్షల జనాభా కన్నా ఎక్కువగా జనాభా ఉన్న జాబితాలో విజయవాడ నగరపాలక సంస్థ, ఇండోర్, సూరత్, నవీ ముంబై తర్వాత చేరుకోవటం ఇదే మొదటిసారని, విజయవాడకు మరో పురస్కారం గార్బేజ్ ఫ్రీ సిటీ కేట గిరీలో సెవెన్ స్టార్ రేటింగ్ వచ్చిందని తెలిపారు. 2021 తర్వాత మళ్లీ 2024లో భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోవటం ఇది రెండవసారని, ఇప్పటివరకు విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ ఉత్తమ స్థానాల్లోనే నిలుస్తు న్నందున సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారం దక్కిందన్నారు. దీనికి ప్రధాన కారణమైన ప్రజలు, పారిశుధ్య కార్మికులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. సూపర్ స్వచ్ఛత లీగ్‌లో స్థానం దక్కిం చుకో వాలంటే గత మూడేళ్లలో కనీసం ఒక్కసారైనా ప్రథమ మూడు స్థానాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు గెలిచి ఉండాలని, 2024 సంవత్సరం వరకు మొదటి 20 స్థానాల్లో నగరం ఉండాలని, నగరానికి వాటర్ ప్లస్ సర్టిఫికేషన్ ఉందని, స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా గార్బేజ్ ఫ్రీ సిటీలో సెవెన్ స్టార్ రేటింగ్ వచ్చిందని తెలిపారు. డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ మాట్లాడుతూ నగరానికి ఉత్తమ పుర స్కారం రావటానికి పారిశుధ్య కార్మికులు ఎనలేని కృషి చేశారన్నారు, తమతోటి కార్పొరేటర్లకు కూడా శుభాకాంక్షలు తెలుపు తూ వారి నిరంతర కృషి సూపర్ స్వచ్ఛతా లీగ్ పురస్కారానికి నిదర్శన మని పేర్కొన్నారు. మరో డిప్యూటీ మేయర్ శైలజారెడ్డి మాట్లాడుతూ అందరి కంటే పొద్దున్నే లేచి పారిశుధ్య నిర్వహణలో నిమగ్న మైన ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికునికి, సిబ్బం దికి, కార్పొరేటర్లకు నగర ప్రజలకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఈ పురస్కారానికి మనకు దక్కిందంటే అది కేవలం అందరి సమిష్టి కృషి అని, అధికారులు, కార్పొరేటర్లు, సిబ్బంది, సమిష్టి కృషి వల్లే సాధ్యమైందన్నారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ అయిన అబ్దుల్ సలామ్, (సెల్ : 9666697189) తండ్రి అబ్దుల్ జబ్బార్, డో.నెం. 5-175, ఉప్పరబజార్, రామవరప్పాడు, విజయవాడ రూరల్, ఎన్.టి.ఆర్.జిల్లా వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు విజయవాడ, పడమటిపేట సెంటర్, సర్వే నెం. 413/ఎ, 45-1-55లో 4 చ.గజాల చిన్న రేకుల షెడ్డుగల స్థిరాస్తి స్థలమును షేక్ మొహమ్మద్ గారి వలన క్రయం పొంది గుణదల సబ్ రిజిస్ట్రార్ నందు దస్తావేజు నెం. 1220/2013, తేది. 05-03-2013 రిజిస్టర్ చేయించుకునియున్నారు. అట్టి ఒరిజినల్ దస్తావేజును ది.17-07-2025వ తేదీన నాక్లయింట్ జిరాక్స్ నిమిత్తం ఒక కవర్లో పెట్టుకుని వారి ఇంటి నుండి బయలుదేరి కోర్టు దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపుకు వెళ్లి సదరు డాక్యుమెంటును జిరాక్స్ చేయిద్దామని చూసుకొనగా ఆ యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్‌తో ఉన్న కవరు ఎక్కడో జారి పడిపోయినది. నాక్లయింటు అన్నిచోట్ల వెతకగా ఎక్కడా కనిపించలేదు. కావున పై తెలిపిన దస్తావేజు ఎవరికైనను దొరికిన యెడల పైన తెలిపిన ఫోన్ నెంబరుకు తెలుపగలరు. కావున పైన తెలిపిన దస్తావేజు ఎవరికైనను దొరికిన యెడల ఈ దిగువ తెల్పిన చిరునామాకు అందజేయగలరు. అదేవిధంగా పై తెల్పిన ఒరిజినల్ దస్తావేజులను ఆసరాగా చేసుకొని ఎవరైనను ఎట్టి అన్యాక్రాంతములు, లావాదేవీలు జరిగినట్లు చేసిన యెడల అట్టి వ్యవహారములు నా క్లయింటును ఏవిధంగా బైండ్ చేయజాలవని మరియు అట్టి చర్యలకు పాల్పడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఎ.సింహాచలం, అడ్వకేట్
డో.నెం. 61-9/5-19, శ్రీసాయి నివాస్ టి.ఎఫ్. 2, పూర్ణచంద్రనగర్, కృష్ణలంక, విజయవాడ-13, ఎన్.టి.ఆర్.జిల్లా, ఏపీ

విజయవాడ, తేది : 19-07-2025

ఆర్థికాభివృద్ధికి సీఏలు భాగస్వాములు కావాలి: మంత్రి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆర్థికాభివృద్ధిలో సీఏల పాత్ర కీలకమని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో భాగస్వాములు కావాలని విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బండ్లమూడి గార్డెన్స్‌లో ఐసీఏఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన "స్ఫూర్తి" పేరుతో నిర్వహించిన మెగా సీఏ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. సీఏ కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య అన్నారు. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించబడిన ప్రతి ఉద్యోగం కథలో సీఏ పాత్ర ఉంటుందన్నారు. గుంటూరు నగరం గుంటూరు సిటీ వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా సిఎలను తయారుచేస్తోందని అన్నారు. సీఏ విద్యార్థుల ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంట ర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోవాలని సూచిం చారు. ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసిఎఐ వైస్ ప్రెసిడెంట్ డి.ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ (ఎస్ఐఆర్‌సి) వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచి చైర్మన్ ఎన్.రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్(ఎస్ఐసీఏఎస్ఏ) గుంటూరు బ్రాంచ్ చైర్మన్ చింతా రఘునందన్, వైస్ చైర్మన్ బి.ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-పెదకాకాని : అభి వృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర అన్నారు. శని వారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 14 నెలల్లో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారని అన్నారు. ఉప్పలపాడు నుంచి నంబూరు మీదగా కాజా గ్రామం వెళ్ళేందుకు రూ.1.90 కోట్లతో వేయనున్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం గోలమూడిలు నూతనంగా రూ.10 లక్షల నిధులతో ఏర్పాటుచేసిన సీసీ రోడ్డును వారు ప్రారంభించారు. ఉప్పలపాడు గ్రామం వద్ద గత కాలంలో వరదలు వచ్చి స్కూల్ మాస్టారు, ఇద్దరు విద్యార్థులు కల్వర్టులో పడి మృతి చెందారు. ఆ సమయంలో ఇచ్చిన హామీ మేరకు అక్కడ మైనర్ కల్వర్టు రూ.1.20 కోట్లతో ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన చేశారు. నందివెలుగు అడ్డరోడ్డు నుంచి తంగేళ్లమూడి, అన్నవర్లపూడి గ్రామాలకు వెళ్ళు మెయిన్ రోడ్డు రూ.98 లక్షలతో వేయటానికి శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వడ్రాణం మార్కండేయులు బాబు, ఆయా గ్రామాల స్థానిక నాయకులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

విశాలాంధ్ర-మాచర్ల : నియోజకవర్గ అభి వృద్ధికి కట్టుబడి ఉన్నామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు జూకంటి గౌతమ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొత్తూరులో జరిగిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జూలకంటి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సంవత్సర కాలంలో సూపర్ సిక్స్ పథకాలను మూడొంతులు పూర్తి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమై, అవినీతి రాజ్యమేలిందన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమన్నారు. వెనుకబడిన పల్నాడు అభివృద్ధికి చంద్రబాబు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగింది ఒక ఎత్తు అయితే... తమ హయాంలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని చేసి చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన అభివృద్ధిపై ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో మజ్జిగపు చిన్న వెంకటరామిరెడ్డి, పెద వెంకటరామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఔషధ నియంత్రణ రంగాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఫార్మసి నిపుణులకు ఔషధ తయారు, విశ్లేషణ, అమ్మకాలు, విద్య, పరిశోధన, రెగ్యులేటరీ అఫైర్స్‌తో పాటు ఔషధ నియంత్రణ లాంటి రంగాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఫార్మావిజ్ ప్రతినిధి (హైదరాబాద్)షేక్.ముబారక్ అన్నారు. శనివారం స్థానిక హిందూ ఫార్మసి కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మసి ప్రాక్టీస్, ఫార్మాస్యూటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ శాఖ ఆధ్వర్యంలో 'ఔషధ తయారీ రంగంలో ఉపాధి అవకాశాల'పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా షేక్.ముబారక్ మాట్లాడుతూ కార్పొరేట్ ఫార్మసి రంగంలో ఫార్మకోవిజిలెన్స్, క్లినికల్ రీసెర్చ్, క్లినికల్ డేటా మేనేజ్‌మెంట్, క్లినికల్ సాస్, మెడికల్ కోడింగ్, మెడికల్ డివైజెస్, నూతన ఔషధ అనుమతులు పొందే రంగాలలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు బి.ఫార్మసి డిగ్రీతో పాటు తాము ఎంచుకున్న రంగంలో శిక్షణ పొందటం ద్వారా వారికి నచ్చిన రంగంలో ఉపాధి పొందవచ్చన్నారు. ఈ సదస్సులో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగ భూషణం, ఫార్మ్.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, అసిస్టెంట్ ప్రొఫెసర్ సీహెచ్.ప్రసాదరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరానికి ప్లాస్టిక్ నుంచి విముక్తి కల్పిద్దాం: నిమ్మల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగరాన్ని ప్లాస్టిక్ నుంచి విముక్తి కల్పిద్దామని జనసేన పార్టీ నాయకులు, 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ పిలుపునిచ్చారు. పట్టణంలోని 18వ డివిజన్ రామనామక్షేత్రం మెయిన్ రోడ్డు భరత మాత విగ్రహం వద్ద ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా మానవ హారం నిర్వహించి ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నిమ్మల వెంకట రమణ మాట్లాడుతూ మానవ జీవనంలో ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలందరూ నిషేధించాలని పిలుపునిచ్చారు. లేకుంటే అది ఒక పెనుభూతంలా మారి క్యాన్సర్ కారక వ్యాధులను తీసుకువచ్చే ప్రమాదం ఉందన్నారు. ఒకవైపు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ మరోవైపు ప్లాస్టిక్ బదులుగా క్లాత్ సంచులు వాడాలని సూచించారు. గుంటూరు నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, సామాజిక సంస్థలు, యువత, విద్యార్థులు అందరూ కలసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు యర్రగోపుల జయదీప్, మున్సిపల్ ఏఈ ప్రసాద్, సచివాలయ కార్యదర్శులు పవన్, వీరాంజనేయులు, బాబ్జి, రాజేష్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘానికి సహకరించండి

విశాలాంధ్ర-పొన్నూరు : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రేషనలైజేషన్‌లో భాగంగా మామిళ్ళపల్లి గ్రామంలోని 156, 157 పోలింగ్ స్టేషన్లను జడ్పీ పాఠశాలకు మార్చినట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ వెల్లడించారు. శనివారం కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. పెదకాకాని మండలంలో 38, 41, 48, చేబ్రోలు మండలంలో 91, 106, పొన్నూరు అర్బన్‌లో 177, 178, 180, 183, 185, 186, 213, 221 పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత... ఆరోగ్యానికి సూత్రం

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ప్రత్యేక అధికారి డాక్టర్ మార్త ఫ్లోరెన్స్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటిస్తే రోగాలు దరిచేరవని సూచించారు. వైద్యశాలలో ప్రతిఒక్కరూ పరిశుభ్రంగా ఉండాలని సిబ్బంది పని పట్ల బాధ్యత వహించాలని కోరారు. వైద్యశాల సూపరింటెండెంట్ ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రాధాన్యత తెలిపారు. పరిశుభ్రత పాటించాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బందితో పాటు ప్రజలు పాల్గొన్నారు.

కాలుష్యం తగ్గింపే లక్ష్యం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025 స్ఫూర్తితో అవసరం లేని ప్లాస్టిక్ ఉపయోగాన్ని నివారించడం, సంబంధిత కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యంగా విస్తృత ప్రచారం చేపట్టడంలో భాగంగా ప్రత్తిపాడు మండల కేంద్రంతో పాటు 16 గ్రామ పంచాయతీలలో ర్యాలీలు, మానవ హారాలు చేపట్టారు. ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు అనే థీమ్ చేపట్టారు. ఇందులో భాగంగా ప్రత్తిపాడులో పంచాయతీ సిబ్బంది, శానిటరీ సిబ్బంది, పంచాయతీ వార్డు సభ్యులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, శ్రీనివాస హైస్కూల్, బీవీఆర్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు కలిసి ప్లాస్టిక్ కవర్లు వద్దు - గుడ్డ సంచులే ముద్దు, ప్లాస్టిక్ వాడకం తగ్గించు - పర్యావరణాన్ని రక్షించు, ప్లాస్టిక్‌ను వాడకు - ప్రాణాలు తీయకు అనే నినాదాలు చేస్తూ ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయం నుంచి పాత మల్లాయపాలెం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వాడక నిషేధ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీఓ కె.శివపార్వతి, డిప్యూటీ ఎంపీడీఓ ఆదాం షఫీ, స్వచ్ఛ భారత్ మిషన్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి రమాదేవి, పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వద్దు.. పేపర్ కవర్లు ముద్దు

విశాలాంధ్ర-తాడేపల్లి : స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి ఎంటీఎంసీ కార్యాలయం ఎదుట శనివారం ఎంటీఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, టీడీపీ నాయకులు, తాడేపల్లిలోని పలు పాఠశాలల విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, సచివాలయ సిబ్బంది ప్లాస్టిక్ వద్దు పేపర్ కవర్ల ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ ఇంటి నుంచి బయలుదేరే ముందే గోనె సంచి పట్టుకోవడం రానున్న ఆరోగ్యకర సమాజానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దారా దాసు, దానబోయిన సుందరరావు యాదవ్, ఇట్టా భాస్కర్, కాటబత్తుని నిర్మల, సాగర్, కొసరాజు శైలజ, తాడిబోయిన భాస్కర్, ఉయ్యాల శ్రీనివాసరావు, జి.నాగేశ్వరరావు, అద్దంకి మురళి, కొయ్యగుర మల్లేశ్వరరావు, తాడిబోయిన గోపి, ఆడపా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక పీఏఎస్ కళాశాలలో నేడు ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్), శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నాలుగవ ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు శనివారం నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారని, శిబిరానికి వచ్చువారు ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు తీసుకురావాలని నిర్వాహకులు తెలిపారు.

ప్లాస్టిక్ నిషేధం అందరి బాధ్యత

విశాలాంధ్ర-నూజెండ్ల : ప్లాస్టిక్ నిషేధం మనందరి బాధ్యత అని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రం నూజెండ్లలో శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించి, స్వచ్ఛమైన సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో చేపట్టిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భవిష్యత్తులో మానవాళికి తీవ్ర ప్రమాదం ఉందన్నారు. గ్రామాల్లో ప్రజలు ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించి, గుడ్డ సంచులను వినియోగించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం ద్వారా కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి, డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర, కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే స్వచ్ఛ చిలకలూరిపేట సాధ్యం: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రజలందరి సహకారంతో రాష్ట్రంలోని 100కు పైగా మున్సిపాలిటీల్లో చిలకలూరిపేట మున్సిపాలిటీ స్వచ్ఛాంధ్ర ర్యాంకుల్లో 15వ స్థానం లో నిలిచిందని, అందుకు కారణమైన అధికా రులు.. సిబ్బంది.. కౌన్సిలర్లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కూటమి ప్రభుత్వ సంకల్పం.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పిలుపుతో శనివారం పట్టణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. చెత్తసేకరణ నిమిత్తం రూ.4లక్షలతో కొనుగోలు చేసిన తోపుడు బండ్లు, డస్ట్ బిన్లను మున్సిపల్ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ విభాగంలో బాగా పనిచేసిన కార్మికులను ప్రత్తిపాటి అభినందనలు తెలిపి సత్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన ప్రత్తిపాటి.... కార్యక్రమం లో భాగంగా ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ పట్టణంలోని మద్దిమల్లయ్య వీధి నుంచి మెయిన్ బజార్.. మెడికల్ బజార్ మీదుగా కళామందిర్ కూడలివరకు సాగింది. పట్టణంలోని ఆక్రమణల్ని తొలగించి, రోడ్ల విస్తరణ చేపట్టనున్నామని, వీధి వ్యాపారులు... దుకాణదారులు ఎవరూ రోడ్లను ఆక్రమించవద్దని, ఇప్పటికే కాలువలు దాటి ముందుకు వ్యాపారాలు పెట్టకున్నవారు స్వచ్ఛందంగా వెనక్కు పెట్టుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, కమిషనర్ పతి శ్రీహరి, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, టీడీపీ నాయకులు పఠాన్ సమాధ్ ఖాన్, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, మద్దిబో యిన శివ, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

మూఢనమ్మకాలు విడనాడాలి

విశాలాంధ్ర-చిలకలూరి పేట: ప్రపంచ దేశాలన్నీ అభివృద్ధిలో పోటీపడుతుంటే మన దేశం మాత్రమే ఓవైపు మూఢనమ్మకాలు, కొందరి అవగాహన రాహిత్యంతో రోజు రోజుకి సమస్యల వలయంలోకి నెట్టి వేస్తున్నారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు మాదాసు భానుప్రసాద్ తెలిపారు. శనివారం ఈ మేరకు పలు విషయాలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలలో అత్యవసర సర్వీసులకు వేరుగా, పాదాచారులకు వేరుగా, వాహన చోదకులకు ప్రత్యేకంగా రహదారులను నిర్మించుకుంటున్నారని, మన దేశంలో ఉన్న పరిమితమైన రోడ్లను అనాలోచితంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలని, రాజకీయ కార్యక్రమాలని వ్యక్తిగత వేడుకలని ఏదో ఒక పేరు చెప్పి నిబంధనలను తుంగలో తొక్కి రోడ్లను బ్లాక్ చేయడం పరిపాటిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. డిజె సౌండ్ సిస్టంతో వేడుకలు నిర్వహించే కార్యక్రమాలలోనే అక్కడక్కడ గుండెపోటుతో చనిపోతున్నారు. డిజె సౌండ్ సిస్టంను నియంత్రించాలని కోరారు.

ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-చిలకలూరి పేట: జిల్లా రవాణా శాఖాధికారి జి. సంజీవ్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక కార్యాలయంలో ఆటో రిక్షా డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ డి.చెన్నకేశవులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మోటారు వాహన తనిఖీ అధికారి ఎన్.గోపాల్ ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని, వెనుక డోర్లు తెరిచి ఉంచడం, డ్రైవర్‌కు ఇరుపక్కలా ప్రయాణికులను కూర్చోబెట్టుకోవడం నిషిద్ధమని ఆయన స్పష్టం చేశారు. మద్యం సేవించి, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని సూచించారు.

కస్తూర్బా పాఠశాలకు తాగునీటి సరఫరా

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలో కేసానుపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశా లకు శనివారం ఇరికేపల్లిలో మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సర ఫరా చేశారు. పాఠశాలకు కొత్తగా వచ్చిన ప్రిన్సి పాల్ తోట అరుణ వినతి మేరకు విద్యార్థుల కోసం సంస్థ అధ్యక్షురాలు నాగేంద్ల సుమతీరత్నం స్పందించి వెంటనే తాగునీటిని పంపించారు. దాంతో సుమతీ రత్నానికి అరుణ కృతజ్ఞతలు తెలిపారు.

న్యాయవాది కెనడీ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-మాచర్ల : అంకితభావంతో పనిచేసి తోటి వారికి ఆదర్శంగా నిలిచిన సీనియర్ న్యాయవాది కె.కెనడి నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస్ కళ్యాణ్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో కెనడా చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. న్యాయవాది కెనడి సేవలు అభినందనీయమన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ కెనడి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు గట్ల సత్యనారాయణరెడ్డి, కేళం శ్రీనివాసరావు, జల్లా నాగేశ్వరరావు, రమేష్ బాబు, జూపల్లి శ్రీనివాసరావు, గౌస్ భాష, గాలి సాహెబ్, ఆవుల ఉదయ్ కుమార్ రెడ్డి, గంగుల శ్రీనివాసరావు, కుర్రి సాయిమార్కోండారెడ్డి, కుటుంబ సభ్యులు చరణ్, చైతన్య, కోర్టు సిబ్బంది జగ్గారావు, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ పరిధిలోని వినుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాచర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత సంవత్సరం పని చేసిన కాంట్రాక్ట్ అధ్యాపకులను 2025-26 సంవత్సరంలో తిరిగి నియమించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. గత సంవత్సరం 2024-25 సంవత్సరంలో పనిచేసిన కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ దరఖాస్తులను వారు పనిచేసిన కళాశాల ప్రిన్సిపాల్‌కి అందజేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా సెలక్షన్ కమిటీ వీరి నియామకం జరుపుతుందని జిల్లా ఐడి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాసరావు తెలిపారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా యెనుముల

విశాలాంధ్ర-గురజాల : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఏడు పార్లమెంటరీ పరిధిలో శనివారం రాష్ట్ర కార్యదర్శుల నియామకం జరిపింది. పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంటరీ పరిధిలో ముగ్గురికి రాష్ట్ర కార్యదర్శి హోదాలో స్థానం లభించింది. గురజాలకు చెందిన యెనుముల మురళీధర్ రెడ్డిని రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నూతలపాటి హనుమయ్య, పడాల శివారెడ్డి(పల్నాడు)లను రాష్ట్ర కార్యదర్శులుగా నియమించారు.

చలో విజయవాడ జయప్రదం చేయండి

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జులై 21న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త 'చలో విజయవాడ' ఉద్యమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నరసరావుపేట డివిజన్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించారు. గోడ పత్రాలను ఆవిష్కరించిన ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా విద్యుత్ ఉద్యోగ సంఘం నేతలు పెద్దఎత్తున హాజరయ్యారు. పోస్టర్ ఆవిష్కరణను ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు కాసా రాంబాబు, ఏఐటీయూసీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, పల్నాడు జిల్లా అధ్యక్షులు ప్రసన్న కుమార్, జిల్లా కార్యదర్శి రాయుడు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాసా రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, కార్మికుల పక్షాన నిలిచిన ఏకైక యూనియన్ ఏఐటీయూసీనే అన్నారు. ఉద్యోగులు, కార్మికులు అందరూ జులై 21న విజయవాడలో జరగనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీడీసీఎల్ యూనిట్‌కు చెందిన నాయకులు శివసాయి, సాయిబాను, శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, నేలయ్య, రాధాకృష్ణమూర్తి, సైదా, వెంకటేశ్వర్లు, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రషీద్ హత్య కేసులో మరో నలుగురు

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండలో సంచలనం కలిగించిన రషీద్ హత్య కేసులో మరో నలుగురు ముద్దాయిలను నిందితులుగా చేర్చుతూ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి మహతి తీర్పు వెలువరించి పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. గత ఏడాది జులై 17వ తేదీన వినుకొండలో రషీద్ హత్య జరిగింది. అయితే పోలీసులు రషీద్ అన్న ఖాదర్ భాషా ఫిర్యాదు మేరకు 20 మంది నిందితులపై కేసు నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా ఉన్న నలుగురు పేర్లను చార్జిషీట్‌లో నమోదు చేయలేదు. అయితే పోలీసులు వైఖరిపై రషీద్ అన్న ఖాదర్ భాష కోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం శుక్రవారం జడ్జి వెలువరించిన తీర్పులో ఎఫ్ఐఆర్ లో ఏ- 2 గా ఉన్న షఫీ ఏ -3 గా ఉన్న షేక్ అర్షత్ మస్తాన్(ఇమ్రాన్) ఏ-6 గా ఉన్న జిమ్ జానీ (హత్య చేసిన జిలాని అన్న) ఏ-7 గా ఉన్న పొట్లపాడు సాయిబాను నిందితులుగా మళ్లీ చార్జిషీట్‌లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో రషీద్ హత్య కేసులో నిందితుల సంఖ్య 18 కి చేరింది. కోర్టు తీర్పు పై రషీద్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్లో న్యాయం జరగకపోయినా కోర్టులో కొంతమేర న్యాయం జరిగిందన్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గురజాల వారి కోర్టులో

E.P. No. 44 / 2024 in O.S. No. 146 / 2016

బిట్వీన్ :

గరికె పుల్లారావు, S/o. లింగమూర్తి, R/o. డోర్. నెం.2-4-7/33, నారాయణపురం (గ్రామం), దాచేపల్లి (మం),పల్నాడుజిల్లా ...డి.హెచ్.ఆర్

మరియు

మోమిన్ అబ్దుల్ జలీల్, S/o. సయ్యద్ సాహెబ్, R/o. డోర్.నెం.7-183, చైతన్య గ్రామీణ బ్యాంక్, దాచేపల్లి(గ్రా & మం), పల్నాడు జిల్లా ...జె.డి.ఆర్

పై నెంబరు ఇ.పి. నందు డి.హెచ్.ఆర్ మరియు జె.డి.ఆర్. పై అమలు సమన్లు కొరకు దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి. దాఖలు చేసి మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొని యుండలేదు. కావున పైన తెలిపిన ఇ.పి.లో మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టువారు ది.31-07-2025వ తేది వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ.గం.10.30ని.లకు పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ లాయరుగారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనిచో మీ పరోక్ష మందు తీర్మానించబడును.

వాయిదా తేది: 31-07-2025.

కావూరి రామకృష్ణ

డి.హెచ్.ఆర్ తరుపు న్యాయవాది, గురజాల, సెల్: 9849144606

CHANGE OF NAME

I, J ARUNA KUMARI spouse of No: JC-315375P, Rank: NB/SUB, Suresh Kumar Jakkula, MEG records, R/o. D.No. 86-8-1730, Gayathri Nagar 4th Line, KVP Colony, VIP Road, Guntur, Guntur District, Andhra Pradesh-522004, have changed my name from J ARUNA KUMARI to ARUNA KUMARI JAKKULA vide affidavit dated 19-07-2025 before the Notary. Henceforth I will be called as ARUNA KUMARI JAKKULA for all purposes.

దస్తావేజులు పోయినది

పల్నాడు జిల్లా, అమరావతి మండలం, లింగాపురం గ్రామానికి చెందిన గార్లపాటి గంగయ్యకు చెందిన సర్వే నెంబర్ 59/ఇ నందు య.0-69సెంట్లు భూమికి గల దస్తావేజులు 118/85వ సంవత్సరంనకు సంబంధించిన రిజిస్టర్ డాక్యుమెంట్స్ ది.07-07-2025న లింగాపురం నుండి అమరావతి వైపుకి బైక్ మీద వెళుతుండగా మాకు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ఒరిజినల్ కాపీలు మార్గమధ్యంలో పోయినవి. ఈ డాక్యుమెంట్స్ దొరికిన వారు ఈ కింది అడ్రస్‌కు తెలపగలరు.

పల్నాడు జిల్లా అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన గార్లపాటి గంగయ్య, సెల్: 9951058945

ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థినిలకు అవగాహన

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జనవరి 2025 నుండి ప్రతినెల మూడవ శనివారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ డా.దస్తగిరి సూచనలతో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్ర బోస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలికి పర్యావ రణాన్ని కాపాడుదాం అనే అంశంతో శనివారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన షకీలా దస్తగిరి మాట్లాడుతూ 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లు, కప్పులు ఇతర ప్లాస్టిక్ వస్తువుల వాడకం మన ఆరోగ్యానికి పర్యావరణానికి ఎంతో ప్రమాదకర మని, ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అలాగే వేడి ఆహార పదార్థాలకు ప్లాస్టిక్ కవర్లు వాడడం వలన ముఖ్యంగా స్త్రీలలో రొమ్ముక్యాన్సర్ గర్భస్రావం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల భూ, జల, వాయు కాలుష్యం ఏర్పడి భవిష్యత్ తరాలకు అనేక సమస్యలు తలెత్తుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, మున్సిపాలిటీ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థినీలు పాల్గొన్నారు.

పని గంటల పెంపును వ్యతిరేకిద్దాం

చల్లా చిన్న ఆంజనేయులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం 10 గంటల పని విధానం అమలు చేయాలని ప్రయత్నం చేయడం పట్ల సీపీఐ సీనియర్ నాయకులు చల్లా చిన్న ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జరిగిన సీపీఐ గుంటూరు నగర సివిల్ సప్లయిస్ శాఖ మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ మహాసభకు కోట్ల మరియదాసు అధ్యక్షత వహించగా చల్లా చిన్న ఆంజనేయులు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రపంచవ్యాప్తంగా పేద ప్రజలకు అండగా నిలుస్తూ పేద, బడుగు, బలహీనవర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. భారతదేశంలో శత వార్షికోత్సవాలను నిర్వహించుకుంటూ దేశంలో నిరుపేదలైన పేద ప్రజల పక్షాన నిలబడి నివేసిన స్థలాల కోసం సమరశీల భూపోరాటాలు నిర్వహించి గూడు లేని పేద ప్రజలకు లక్షలాది ఎకరాలు భూమిని పంచిన పార్టీ సీపీఐ అని తెలిపారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని, సూపర్ సిక్స్ హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయటంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా అధికారం వచ్చిన తర్వాత మరో విధంగా వ్యవహరించటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు భూమిని ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలనే సీపీఐ డిమాండ్‌ను త్వరితగతిన అమలు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహించడానికి ప్రజలను సమా యత్తం చేయటానికి సంసిద్ధంగా ఉన్నామని అన్నారు. నగర కార్యవర్గ సభ్యులు జి.సురేష్ బాబు మాట్లాడుతూ దేశంలో పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక, ఉద్యోగ వర్గాల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ దశల వారి ఆందోళన నిర్వహిస్తుందని. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల ఉద్యమాలను రూపొందించడం కోసం మహాసభలు నిర్వహించటం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ పోరాటాల రూపకల్పన చేస్తారని తెలిపారు. నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజి బాబు మాట్లాడుతూ ఈ నెల 24న శారదాకాలనీలో నిర్వహించే సీపీఐ 25వ నగర మహాసభలో నగరంలోని పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తొలుత ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సీపీఐ జెండాను కోట మాల్యాద్రి, మరొక జెండాను చల్లా చిన్న ఆంజనేయులు ఆవిష్కరించారు.

ఈ మహాసభలో నూతన కార్యదర్శిగా కోట్ల మరియదాసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శాఖ సభ్యులు పోగులూరి దానం, వినుకొండ దేవిడ్, కేశనపల్లి కాంతారావు, సురేష్, బుజ్జి, నాగరాజు, పెద్ద కోటేష్, జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థకు బ్యాంకులు వెన్నుముక

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : బ్యాంకులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచాయని ఏఐబీఈఏ సలహాదారు కిషోర్ కుమార్ అన్నారు. 56వ బ్యాంకుల జాతీయకరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందూ కళాశాల కూడలిలోని యూబీఐ వద్ద జిల్లా ఉద్యోగ సంఘాల కార్యదర్శి భాషా శనివారం పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకులు 1969 జూలై 19న జాతీయం చేయబడ్డాయని తెలిపారు. వ్యవసాయం, సన్న, చిన్నకారు రైతులకు, చిన్న, మధ్యతరహా వ్యాపారుల అభివృద్ధికి దోహదపడ్డాయన్నారు. 1991 తరువాత ఆర్థిక సంస్కరణల పేరుతో ప్రాధాన్యత రంగాలను పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు అధిక ఋణాలు ఇవ్వడం, అవి తిరిగి కట్టకపోవడంతో బ్యాంకులలో నిరర్థక ఆస్తులు పెరిగి బ్యాంకు లాభాలన్నీ వాటికి సర్దుబాటు చేయడం వలన బ్యాంకుల ఆదాయం ఆవిరైపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఋణ ఎగవేతదారులపై కఠిన చర్యలు తీసుకొని వారి వ్యక్తిగత ఆస్తులను కూడా జప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆనాడు బ్యాంకుల జాతీయకరణను వ్యతిరేకించిన వారు నేడు అధికారంలో ఉండడం అనేది ప్రభుత్వరంగ బ్యాంకుల ఉనికికి ప్రమాదకరమని అన్నారు. అదానీ కంపెనీలు బ్యాంకులు వేలం వేసిన రూ.62 వేల కోట్ల ఆస్తులను కేవలం రూ.16 వేల కోట్లకే స్వాధీనం చేసుకున్నారని, అందువలన ప్రైవేటీకరణ ద్వారా బ్యాంకులను వారికి అప్పచెప్పే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో బ్యాంకు ఉద్యోగ నాయకులు మురళీ, షరీఫ్, పృథ్వీ, క్రాంతి, సీపీఐ నాయకులు పచ్చల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలు బేఖాతర్

- షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రేకుల షెడ్లు తొలగింపు
- కమిషనర్ దౌర్జన్యాన్ని ఖండించిన టీడీపీ, సీపీఎం
- పోలీసులకు బాధితుల ఫిర్యాదు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని కారంపూడి రోడ్డు పద్మప్రియ లాడ్జి ఎదురుగా నిర్మాణ దశలో నిలిచిపోయిన షాపింగ్ కాంప్లెక్స్ వద్ద గత చిరు వ్యాపారులు షాపులు నిర్మాణం కోసం రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకోగా, శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ సిబ్బందితో కలిసి షెడ్లను తొలగించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు తాము షాపులు నిర్మాణం చేసుకుంటున్నామని బాధిత చిరు వ్యాపారులు చెపుతున్న వినకుండా దౌర్జన్యంగా తొలగించారు. గత 30ఏళ్లగా తామంతా చిన్నచిన్న షాపులు పెట్టుకుని జీవనం సాగిస్తున్నామని, గత మూడేళ్ల క్రితం కాంప్లెక్స్ నిర్మాణానికై మునిసిపల్ అధికారులు తమ షాపులను తొలగించే క్రమంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసిన తర్వాత అందరికీ షాపులు కేటాయిస్తామని హామీ ఇచ్చి తొలగించడం జరిగిందన్నారు. కానీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోర్టు వివాదాల మధ్య నిలిచిపోయిందని దీనితో తమ జీవనం కష్టతరమై మాకు న్యాయం చేయాలంటూ అనేకసార్లు మున్సిపల్ అధికారులను విన్నవించు కోవడం జరిగిందన్నారు. కానీ పట్టించుకోకపోవడంతో బాధితులమైన మేము ఇటీవల హైకోర్టుని ఆశ్రయించగా ప్రస్తుతం మీరు కొనసాగిన పాత స్థానంలో వ్యాపారం చేసుకోమంటూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌కి చెప్తున్న వినకుండా దౌర్జన్యంగా షాపుల నిర్మాణాలను తొలగించి మెటీరియల్సు ట్రాక్టర్లలో తరలించారు. బాదితుడు కుండల వ్యాపారి కి చెందిన కుండలు, ప్రమిదలు, మట్టి గృహోపకరణాలు వారి ఇష్టానుసారంగా తొలగించి ఆ పేద కొండల వ్యాపారికి సుమారు రెండు లక్షల నష్టాన్ని కలిగించారు. సమాచారం తెలుసుకున్న సిపిఎం నాయకులు కే హను మంత్ రెడ్డి, బొంకూ రి వెంకటేశ్వర్లు, కంతేటి శివరామ కృష్ణ, చేకూరి సురేష్ రాజా, చలం పల్లి శ్రీను తదితరులు వెళ్లి హైకోర్టు ఉత్తర్వులను అతిక్రమిచ్చి మున్సిపల్ సిబ్బంది చేస్తున్న దౌర్జన్యాన్ని ఖండించారు. సమాచారం తెలుసుకున్న టిడిపి కౌన్సిలర్ పత్తి పూర్ణ అక్కడకు చేరుకొని కోర్టు ఉత్తర్వులను అతిక్రమించడం సరికాదని ఖండించారు. కమిషనర్ సుభాష్ చంద్రబోస్ దౌర్జన్యం పై సిపిఎం నాయకులు, టిడిపి కౌన్సిలర్ సూచనల మేరకు పూర్తిగా నష్టపోయిన రాజారపు ముని వెంకటేశ్వర్లు, తన భార్య రామ సుబ్బులు వినుకొండ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే బాధితులు మిన్నే కల్లి చాంద్బాషా, షేక్. మహబూబ్ సుభాని, షేక్. మస్తాన్ వలి, రుస్తుం వలి, శివన్నారాయణ, సిహెచ్. సుధాకర్, బ్రహ్మారెడ్డి, షేక్ జానీ భాష, పుహే ఖాదర్, ఎల్. సుబ్బారెడ్డి, వై. సుబ్బారెడ్డి లలో అందరి తరపున చాంద్ బాషా, సుభాని, మస్తాన్ వలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కమిషనర్ వివరణ..

ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌ను వివరణ అడగ్గా ఆ కాంప్లెక్స్ వివాదం కోర్టులో ఉందని స్టేటస్ కోలో ఉందని కోర్టులో ఉన్న కాంప్లెక్స్ వివాదం అలా ఉంటే స్టేటస్కో ధిక్కరించి కాంప్లెక్స్ ముందు ఎలా షెడ్లు వేస్తారని కమిషనర్ సుభాష్ చంద్రబోస్ వివరణ ఇచ్చారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిద్దాం

విశాలాంధ్ర-తెనాలి : ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని సీనియర్ మలేరియా సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి అన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి నెల మూడవ శనివారం చేపట్టాల్సిన కార్యక్రమంలో భాగంగా తెనాలి సహాయ మలేరియా అధికారి కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని దాని వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. స్థానిక హట్కో కాలనీలో ప్రజలకు ప్లాస్టిక్ వినియోగంపై కలిగే అనారోగ్య సమస్యలను గురించి వివరించారు. తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ డబ్బాల తయారీలలో ఎథిలిన్, పాలిఎథిలిన్, క్యాడ్మియం, సీసము వంటి రసాయనాలను వాడటం వలన క్యాన్సర్, వాంతులు, గుండె పెరగటం, మెదడు కణాలు క్షీణించడం వంటి అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని చెప్పారు. ప్లాస్టిక్ వాడకాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం అత్యంత ప్రమాదకరమైనదని దీనిని 60కి పైగా దేశాలు నిషేధించాయని తెలిపారు. ఎస్‌హెచ్ఐ గుద్దంటి రవికుమార్, తెనాలి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్స్ దీపాల శ్రీనివాసరావు, దాసరి మల్లేశ్వర రావు, తిరువీధుల శివరామ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ సయ్యద్ కరీముల్లా, దీపాల శ్రీనివాసరావు, ఆలా వేణుగోపాలరావు, షేక్ నవీద్, షేక్ రషీద్, సంకా శరత్ బాబు, మున్నంగి రత్నాకర రావు, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

నందివెలుగు ఆర్వోబీకి అబ్దుల్ కలాం పేరు: పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నందివెలుగు ఆర్వోబీ కేవలం కనెక్టివిటీకి కాదు. గుంటూరు అభివృద్ధికి పునాది.. ప్రజల నమ్మకానికి, నాయకుల పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం. అలాంటి ఈ ఆర్.ఓ.బి.కి ప్రజల నుంచి ఎనలేని మన్ననలు గౌరవం పొందిన కలాం పేరు మీద అబ్దుల్ కలాం నంది వెలుగు బ్రిడ్జ్"గా కృతజ్ఞతతో నామకరణం చేస్తున్నామని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించారు. ఆర్వోబీ పునఃప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. నియోజక వర్గంలో మైనార్టీలు అధికంగా ఉన్న నేపథ్యంలో వారిని గౌరవిస్తూ స్వర్గీయ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేరు పెట్టబోతున్నామని అన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ నందివెలుగు రోడ్డు ఆర్వోబీ పునః నిర్మాణం ద్వారా గుంటూరుకు మహర్దశ ప్రారంభమైందని అన్నారు. ఆర్వోబీ నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభించి 6 నుంచి 8 నెలలలోపు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. గత ప్రభుత్వ పాలకులు, ప్రజాప్రతినిధులు అసంపూర్తిగా నిలిచిన ఆర్వోబీ వైపు చూసిన పాపాన పోలేదని మండిపడ్డారు. పెమ్మసాని చొరవతో పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ // నెం. 24-34-35, హిందూ కాలేజి వెనుక, గ్రాండ్ ట్రంక్ రోడ్, లాలాపేట, గుంటూరు. ఫోన్: 0863-2222444, 99852 02444

ఇ-వేలం ద్వారా వాహనముల అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని **"యధాతథ స్థితి"**లో వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్ముటకు నిర్ణయించినారు. వాహనముల లోన్ తాలూకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

వ. నెం.	ఋణగ్రహీత పేరు & ఖాతా నెం. & బ్రాంచి పేరు	వాహన వివరములు, రిజిస్ట్రేషన్ నెం., మోడల్	రిజర్వు ధర & ఇఎమ్‌డి	వేలం సమయం	వాహనము తనిఖీ కొరకు
1	శ్రీ నర్రా రామమోహనరావు అకౌంట్ నెం.0255702400015901 మెయిన్ బ్రాంచి, గుంటూరు	1) Ashok Leyland Ltd Goods Carrier (HGV) 2) Ashok Leyland Ltd Goods Carrier (HGV) AP 39 WB1926 / 2024 / Diesel AP39 WB1927 2024 / Diesel 1) ENGINE NO. RCHZ428224 2) ENGINE NO. RCHZ428226	1) Rs.41,00,000/- & Rs.4,10,000/- 2) Rs.42,00,000/- & Rs.4,20,000/-	10.00 AM to 12.00 NOON	9949811226

ఇ-వేలం తేది మరియు సమయం: 30-07-2025, ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.2,000/- లతో గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమనిబంధనలు: (1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు బిడ్ మొత్తం మీద 15% మొత్తము వెంటనే చెల్లించవలెను, మిగిలిన సొమ్మును 7 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా ఇప్పటివరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు రద్దుచేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) **వాహనముల రిజిస్ట్రేషన్ బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనములు ఇవ్వబడును.** (5) **వాహనముల పార్కింగ్ యార్డు యొక్క అద్దె విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను.** (6) ఇతర వివరములకు అధీకృత అధికార్, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, మెయిన్ బ్రాంచి, నెం. 24-34-35, హిందూ కాలేజి వెనుక, గ్రాండ్ ట్రంక్ రోడ్, లాలాపేట, గుంటూరు. ఫోన్: 0863-2222444, 99852 02444 నందు మరియు ఇ-వేలం కొరకు M/s. C1 India Pvt. Ltd యొక్క వెబ్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ఇ-వేలం యొక్క వివరణాత్మక నిబంధనలు & షరతుల ద్వారా వెళ్లాలని బిడ్డర్లకు తెలుపడమైనది. మిగిలిన వివరముల కొరకు https://www.bankeauctions.com, శ్రీ ధరణి కృష్ణ, మొబైల్ నెం.9948182222 మరియు హెల్ప్ లైన్ నెం.+91-120-4888888 నందు సంప్రదించగలరు. **గమనిక:** వాహనం యొక్క రిజిస్ట్రేషన్ పేరు మార్పునకు మొబైల్ నెం:9949811226 ను సంప్రదించగలరు మరియు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ ఛార్జీలు విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను.

తేది: 19-07-2025, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు

33 శాతం మరణాలు గుండె సంబంధిత రోగాలే: మంత్రి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలోని ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ అండ్ జనరల్ హాస్పిటల్‌లో ఏపీసీఎస్ఐ - ఓవన్ 2025 సదస్సును రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అట్టహాసంగా ప్రారంభించారు. దేశంలో పెరుగుతున్న హృదయ సంబంధిత వ్యాధులు, వాటి పరిష్కారంపై ప్రముఖ కార్డియాలజిస్టులు, అధ్యాపకులు, వైద్య విద్యార్థులు సదస్సులో పాల్గొని చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ గుండె ఆరోగ్యం, రోగి సంరక్షణకు సంబంధించి కార్డియాలజిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా-ఆంధ్రప్రదేశ్ చాప్టర్, ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయమని, ప్రపంచవ్యాప్తంగా 33 శాతం మరణాలకు గుండె సంబంధిత రోగాలే(సీవీడీ) కారణమవుతున్నాయని అన్నారు. మన రాష్ట్రంలో 1.5 లక్షల మంది సీవీడీ కారణంగా ఏటా చనిపోతున్నారని మంత్రి తెలిపారు. స్టెమీ ప్రోగ్రామ్ కింద గోల్డెన్ అవర్‌లో ప్రాణాలు కాపాడే రూ.45 వేల విలువ చేసే టెనెక్టిప్లేస్ ఇంజెక్షన్‌ను ఉచితంగా అందిస్తున్నాము. ఇప్పటి వరకు ఈ ఇంజెక్షన్ ద్వారా మూడు వేలకు పైగా ప్రాణాలు కాపాడామని వివరించారు. ఎన్నారై అకాడమీ అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ ఇలాంటి సదస్సు ఎన్నారైలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందనితెలిపారు. ఎన్టీఆర్ వైద్య విద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మారుతున్న జీవన శైలికి తగిన వైద్య విధానాలను నిత్యం తెలుసుకుంటూ ఉండాలని వాటికి ఇలాంటి సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జాన్ సతీశ్, డాక్టర్ శ్రీనివాస్ చౌదరి, ఎన్నారై డీన్ డాక్టర్ లక్ష్మీ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నగర మహాసభను జయప్రదం చేయాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరం లోని శారదాకాలనీలో ఈ నెల 24న జరుగనున్న సీపీఐ నగర 25వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. స్థానిక 28వ డివిజన్ నల్లగుంట శాఖ మహాసభ ప్రభాకర్ అధ్యక్షతన శుక్రవారం రాత్రి జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగించడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అలాగే ట్రూఅప్ చార్జీలను, విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని ఇచ్చిన హామీని పక్కనపెట్టి ప్రభుత్వాలు ప్రజల నుంచి సొమ్మును దోచుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.15 వేల కోట్లు ప్రజల నుంచి వసూలు చేశారన్నారు. ఇప్పటికైనా ప్రజలపై భారాలు మోపడం నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శాఖ నూతన కార్యదర్శిగా ఎస్‌కే మొహిద్దిన్‌ను, సహాయ కార్యదర్శిగా ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా శివశంకర్

విశాలాంధ్ర-తాడికొండ : సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శిగా పొన్నెకల్లు గ్రామానికి చెందిన ముప్పాళ్ళ శివశంకర్ రావును శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పొన్నెకల్లు గ్రామ పార్టీ కార్యాలయంలో 23వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా శివశంకర్ రావును రెండవ పర్యాయం నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. తొలిసారి 2022లో అడ్డరోడ్డులో జరిగిన నియోజకవర్గ సమావేశంలో శివశంకర్‌ను ఎన్నుకోవడం జరిగింది. తిరిగి రెండవసారి కార్యదర్శి అయ్యారు. వీరితోపాటు కౌన్సిల్ సభ్యులుగా 21 మందిని, కార్యవర్గ సభ్యులుగా 11 మందిని ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పట్ల అప్రమత్తంగా ఉంటామని, పార్టీ బలోపేతానికి పూర్తి సహకారం అందిస్తానని శివశంకర్ రావు తెలిపారు.

చెట్లు పెంచుదాం.. ప్లాస్టిక్ అంతం చేద్దాం

విశాలాంధ్ర-పెదనందిపాడు : చెట్లను పెంచి, ప్లాస్టిక్‌ను అంతం చేద్దామని పీఏస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీర రాఘవయ్య అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహణలో భాగంగా కళాశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, మొక్కలను నాటారు. వైస్ ప్రిన్సిపాల్ కె.ప్రతాప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పాతూరి శ్రీనివాసరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు మోపే..

స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : సామాన్యునిపై విద్యుత్ భారాలు మోపే స్మార్ట్ మీటర్ల బిగింపుతో సామాన్య మధ్యతరగతి ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. శనివారం మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో సీపీఐ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలన్నారు. విద్యుత్ చార్జీల పెంపు పేద, మధ్యతరగతి ప్రజలపై పెనుభారంగా మారాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూరుస్తూ, ప్రజల నడ్డి విరుస్తున్నాయని అన్నారు. అదానీకి లాభం చేకూర్చే విధంగా స్మార్ట్ మీటర్లను కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలో అమలుపరుస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తుందని ఆరోపించారు. స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే ప్రజలు ప్రతిఘటించాలని ఆయన తెలిపారు. స్మార్ట్ మీటర్ల వలన విద్యుత్ వినియోగదారులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. సెల్‌ఫోన్ రీఛార్జ్ చేసినా విధంగా విద్యుత్ మీటర్‌ను రీఛార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ట్రూఅప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదానీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సీపీఎం మండల కార్యదర్శి వద్దంటి దుర్గారావు మాట్లాడుతూ ప్రజలకు పెను భారంగా మారినా స్మార్ట్ మీటర్లను, విద్యుత్తు సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజలు సర్దుబాటు చార్జీలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే అదాని స్మార్ట్ మీటర్ బిగించి విద్యుత్‌ను అదానీ కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచేందుకు సభలు, సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కటారి జేసుదాస్, జాలాది విజయేందర్ రావు, పంతగాని మరియదాసు, జూటూరు శంకర్రావు, షేక్ మదీనా, పొదిలి మరియదాసు, జాలాది నవీన్, తాడిబోయిన నరేంద్ర, సీపీఎం నాయకులు భీమిరెడ్డి కోటేశ్వరి, తమ్ము ప్రసాద్ రెడ్డి, గండికోట బాబు వరప్రసాద్, సీతారామాంజనేయులు, గద్దం అజయ్, మేడా శివయ్య, పాలేటి అప్పారావు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు, అక్రమ రవాణా లేని గ్రామాలే సురక్షితం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : వట్టిచెరు కూరు మండల పరిధిలోని ముట్లూరు గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మై ఛాయిసెస్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో సురక్షిత గ్రామ జ్యోతి అనే పేరుతో అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకి ల్యాంప్ సంస్థ కోఆర్డినేటర్ కొండపల్లి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి తన బాధ్యతలను మరువకూడదని, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని వివరించారు. ముఖ్యంగా బాల్యవివాహాలు, అక్రమ రవాణా, గృహహింస లేని గ్రామాలే సురక్షిత గ్రామాలుగా పిలవబడతాయని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు జోన్ మేరీ ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు కామిక్ బుక్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా కోవెలమూడి అంగన్‌వాడీ సెంటర్ వద్ద, గ్రామంలో తల్లిదండ్రులను కలిసి సురక్షిత గ్రామ జ్యోతి, సురక్షిత గ్రామం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ల్యాంప్ సంస్థ ప్రతినిధి తురక మంగయ్య, కోవెలమూడి సర్పంచ్ ఆళ్ల సాంబశివరావు, వట్టిచెరుకూరు సెక్టార్ సూపర్‌వైజర్ ఉషారాణి, అంగన్‌వాడీ కార్యకర్త అనురాధ దేవి తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ ఆంధ్ర, ఆరోగ్య ఆంధ్ర' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయ ప్రాంగణం నందు 'డిఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ కార్యాలయం సిబ్బంది చేత 'స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన, ప్రత్యామ్నాయల వినియోగం'పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 'స్వచ్ఛ ఆంధ్ర, ఆరోగ్య ఆంధ్ర'పై పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి డాక్టర్ శ్రావణ్‌బాబు, డీపీఓ సైమన్ రాజు, ఏఓ కృష్ణకుమారి, సీహెచ్ఓ వెంకటేశ్వర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : సీపీఐ పెదకూరపాడు నియోజకవర్గ 16వ మహాసభలు జయప్రదం చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పెదకూరపాడులో శనివారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు అమరావతి బస్టాండ్ సమీపంలో గల పోలీస్ క్వార్టర్ సమీపంలో సీపీఐ పెదకూరపాడు నియోజకవర్గ 16వ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగే మహాసభలకు ముఖ్యఅతిథులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శరత్, సీపీఐ పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాస రావు, ఏరియా కార్యవర్గ సభ్యులు శరణం విజయ, నాయకులు పోతుగంటి నాగేశ్వరరావు, ఎస్‌కే మస్తాన్, బుజ్జి, పొన్నూరి వెంకట్రావు, పటాన్ నాగుల మీరా, కారంపూడి చెన్నకేశవరావు, సేలం ముని పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. మహాసభను జయప్రదం చేసేందుకు పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఐదు మండలాల నుంచి సీపీఐ కార్యకర్తలు తరలిరావాలని శ్రీనివాసరావు కోరారు.

ఈ కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి పఠాన్ నాగుల్ మీర, నేలపాటి ఏసోబు, తేల ప్రసాదు, సుధాకర్, రతన్ రాజు, పురుషోత్తం, నాగేశ్వరరావు, చిన్ని శేఖర్, తాళ్లూరు మల్లికార్జునరావు, రతన్ బాబు తదితరులు పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు.

శ్రేయకు పీహెచ్‌డీ ప్రదానం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని ఫార్మసీ కళాశాలలో పరిశోధన విద్యార్థిని శ్రేయ కొసనం గుండె సంబంధిత సమస్యలకు మొక్కల ఆధారిత చికిత్సలతో నూతన పరిష్కారాలను కనుగొన్నట్లు కేఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి పసుపుల మార్గదర్శకత్వంలో గుండె సంబంధిత వ్యాధులపై పరిశోధన చేసిన శ్రేయ కొసనం గుండెకు ఏర్పడే పలు రకాల సమస్యలకు సాంప్రదాయ మొక్కల నుంచి పలు రకాల ఔషధాలు తయారుచేయవచ్చుననే పరిశోధనా పత్రాన్ని సమర్పించినట్లు, అందుకు గాను శ్రేయ కొసనం కేఎల్ ఫార్మసీ కళాశాల నుంచి పీహెచ్‌డీ డిగ్రీని అందుకున్నట్లు తెలిపారు. ఆమె చేసిన పరిశోధనను మెడికల్ పరిభాషలో 'ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమోయిల్ డెరివేటివ్ ఫ్రమ్ అగనోస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా - రిపెర్ఫ్యూజన్ ఇంజురీ, ఇంటిగ్రేటింగ్ కంప్యుటేషనల్ టెక్నిక్స్ విత్ సెల్ లైన్ వాలిడేషన్ యూజింగ్ హెచ్9సి2 కార్డియో మయోసైట్స్' అని పేర్కొంటారన్నారు. సాంప్రదాయ ఔషధ మొక్కల నుంచి నెట్‌వర్క్ ఫార్మకాలజీ ద్వారా బహుళ-లక్ష్య చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్లు తెలిపారు. ఆమెను కేఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ బుచ్చి నాయుడు, ఆర్ ప్యాక్ ఛైర్మన్ డాక్టర్ నరేంద్ర అభినందించారు. శ్రేయ గుంటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు మనమరాలు, పారిశ్రామికవేత్త కొసనం రామారావు-భారతి దంపతుల కుమార్తె.

పల్లెల ప్రగతి కోసం ప్లాస్టిక్ నివారిద్దాం

విశాలాంధ్ర – ఉయ్యూరు : పచ్చని పల్లెల్లో ప్రగతికి విఘాతంగా మారిన ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని బొల్లపాడు ఎంపీటీసీ తుమ్మూరు గంగరత్నం కోరారు. మండలంలోని స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం బొల్లపాడులో జరిగింది. స్థానిక మండల పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ గంగరత్నం పాల్గొని మాట్లాడారు. గ్రామాలు అన్నింట అభివృద్ధి చెందాలంటే ప్లాస్టిక్ నివారణ ఒక్కటే మార్గం అన్నారు . ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవకపోవడంతో నిరుపయోగంగా మారి అంటు రోగాలు ప్రబలుతున్నాయని, వాటిని నివారించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, మహిళా సంరక్షణ కార్యదర్శి ఈఎం రాణి సచివాలయ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఇందిరా, పాఠశాల హెచ్ఎం కోసాబేగం పలువురు ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రమంలో మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం అధికార యంత్రాంగం, ప్రజా ప్రతి నిధులతో స్థానిక ప్రజలు, విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహిం చారు. సందర్భంగా ప్లాస్టిక్ నివారణకు తాము సైతం అంటూ ప్రతిజ్ఞ చేశారు.

దేవేరులకు ఆషాడంసారె

విశాలాంధ్ర – కూచిపూడి : మొవ్వ మండలం పెదపూడి గ్రామంలోని పలు దేవాలయాలలోనిదేవేరులకు మహిళలు ఆషాడ సారె అందజేశారు దీనిలో భాగంగానే శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో సీతమ్మ వారికి మహిళలు ఆషాడసారెను సమర్పించారు. ఆ అనంతరం అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

కూచిపూడి ఆరోగ్య ఉప కేంద్రంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర – కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి ఆరోగ్య ఉప కేంద్రంలో శనివారం (మూడవ శనివారం సందర్భంగా) స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కె రామాంజనేయులు, సచివాలయ ఏఎన్ఎం జి .సమిత, సిహెచ్ఓ కే దివ్య, ఆశా వర్కర్ జి శశాంక పాల్గొన్నారు. కూచిపూడిలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు అమిరెడ్డిఅనుపల్లవి భువ నేశ్వరి సారథ్యంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించారు.

చెరుకుమిల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర – కృత్తివెన్ను: చెరుకుమిల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా విగ్రహ ప్రతిష్ట చేసిన శివాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో విగ్రహ ప్రతిష్ట జరిగి 45 రోజులు పూర్తయిన సందర్భంలో వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. దాతల సహకారంతో దాదాపు కోటి రూపాయలు ఖర్చుతో ఈ గ్రామంలో నూతనంగా శివాలయం నిర్మించిన సంగతి తెలిసిందే. శనివారం తెల్లవారుజాము నుండి భక్తుల కోలాహల మధ్య ఆలయంలో సందడి నెలకొంది. అత్యంత రమణీయంగా స్వామి వారిని అలంకరించి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, తేనే అభిషేకం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిలేష్ మెరైన్ ఎక్స్పోర్ట్ కంపెనీ ఎండీ పట్టపు బాలాజీ, మాజీ సర్పంచ్ పట్టపు ప్రసాదు, పట్టపు రాధాకృష్ణ, పట్టపు శ్రీనివాసరావు, పట్టపు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ఇబ్బందులు తొలగిస్తాం : ఎమ్మెల్యే యార్లగడ్డ

విశాలాంధ్ర – గన్నవరం : రైతుల సాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్ల గడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చిన యార్లగడ్డ ముందుగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు గన్నవరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో రూపొందించిన కర పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితుల

కారణంగా సాగునీటి కొరత ఏర్పడిందని దీని నివారణకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కాలువ కింది గ్రామాల్లో సాగునీటి కొరతను తీర్చేందుకు ఏలూరు కాల్వకు గరిష్టంగా నీటిని విడుదల చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పోలవరం కాలువ పరివాహక ప్రాంతంలో తన సొంత నిధులతో అందించిన మోటార్ల నుఉపయోగించుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, గూడవల్లి నరసింహ రావు, ఆళ్ల వెంకట గోపాలకృష్ణ రావు, బొప్పన హరికృష్ణ, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, గన్నవరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బోడపాటి రవికుమార్, ముస్తాబాద్ గ్రామ పిఏసిఎస్ చైర్మన్ మేడేపల్లి రమ, ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ వేము రాధాకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కోసరాజు సాయిరాం, ముస్తాబాద గ్రామ టిడిపి అధ్యక్షులు కడియాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి కురేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చోడవరపు వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పాలడుగు మల్లికార్జునరావు, గొంది నరేంద్ర, బుస్సే నాగప్రసాద్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పరచూరి నరేష్, కృష్ణాజిల్లా అంగన్వాడి మరియు డ్వాక్రా విభాగం అధ్యక్షురాలు పొదిలి లలిత, కంభంపాటి లక్ష్మి, నెక్కంటి శ్రీదేవి, గ్రామ తెలుగు యువత నాయకులు కలపర్తి అనిల్, బొద్దు ఫనీంద్ర, పోలింగ్ బూత్ ఇన్చార్జీలు చాగర్లమూడి యుగంధర్, బోడా ధర్మారావు, అంటారు పొడేటి శాంత, గుంటూరు ప్రసాదు, మొవ్వ వెంకటేశ్వరరావు, తాటిపాముల నాగయ్య, జల్లెడ శ్రీమన్నారాయణ, వస్త్ర ఇన్చార్జి అన్నే హరికృష్ణ, బండి బాలకృష్ణ, యనమదల సతీష్, అంకం రామారావు, జాస్తి రేణుక, ఇలప్రోలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వృద్ధురాలని కుటుంబ సభ్యులకు అప్పగించిన ఆర్కె

విశాలాంధ్ర – గుడివాడ : వృద్ధురాలు మతిస్థిమితం సరిగ్గా లేకపోవడం వల్ల ఇల్లు విడిచి పట్టణంలో రోడ్లమీద తిరగడంతో ఆ వృద్ధురాలను ఆశ్రమంలో చేర్పించి వారి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటిన బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్కె). శని వారం మృతిస్థిమితంలేని వృద్ధ మహిళా శుక్రవారం మార్కెట్ సెంటర్లో రోడ్లుపై ఉండడంతో బిజెపి పట్టణాధ్యక్షుడు ఆర్కెకు సమాచరం ఇవ్వడంతో స్పందించిన ఆర్కె ఆశ్రమంలో చేర్పించడంతో కుటుంబ సభ్యులు వచ్చి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆర్కె మాట్లాడుతూ స్థానికులు తమ వారియర్స్ కి తెలియజేయగా వెంటనే స్పందించి పోలీస్కి సమాచారం అందజేసి ఆ తల్లిని వృద్ధుల ఆశ్రమంలో చేర్పించగా మామగారు ఫోటోని అన్ని గ్రూపులో షేర్ చేయగా ఆ వృద్ధ తల్లిని గుర్తించి వారి కూతురు ఆశ్రమంలోకి వచ్చి తల్లిని తీసుకువెళ్లారు.

విస్సన్నపేటలో స్వచ్ఛతా సేవ

విశాలాంధ్ర – విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో మండల అధి కారుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హే సేవా కార్యక్రమాన్ని శనివారం నిర్వ హించారు. దీనిలో భాగంగా స్థానిక మండలపరిషత్తు కార్యాలయం నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు అవగాహన ప్రదర్శన చేసి, అనం తరం అక్కడి దుకాణాల నిర్వాహకులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాల యాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. తహశీల్దారు కె.లక్ష్మీ కల్యాణి, ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, నరేగా, వెలుగు బాధ్యులు ఆనందరావు, జమలయ్య, పలుశాఖల అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, కూటమి పార్టీల నేతలు, మహిళలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ను త్యజించండి - పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర – ఉయ్యూరు : మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఉయ్యూరు నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్య నారాయణ (నాని) అన్నారు. ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో స్థానిక శ్రీ శ్రీనివాస కళాశాల విద్యార్థులతో కలిసి శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట చెట్టు ఊరంతా వనం అనే రీతిగా మొక్కలు పెంచాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్న మానవాళి సుఖంగా, ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా జీవించాలంటే స్వచ్ఛమైన గాలి, నీరు వాతావరణం అవసరమన్నారు. అలాంటి వాతావరణాన్ని విద్యార్థి దశ నుండి అలవర్చుకొని సమాజాభివృద్ధికి సహకరించాలని కోరారు. శ్రీ శ్రీనివాస కళాశాల విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ భాగం ద్వారా మొక్కలు నాటడం, పరిసరాలను పరిశుభ్రపరచడం ప్రజలకు అవగాహన కల్పించేలా చైతన్యవంతమైన ర్యాలీలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు నగర పంచాయతీ మాజీ చైర్మన్ జంపాన పూర్ణ చంద్రరావు (పూల), వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మండవ జయదేవ్, సభ్యులు వినయ్ కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్షులు చొప్పవరపు సుబ్రహ్మణ్యం, వాకర్స్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు కోడె సాంబశివరావు ప్రతినిధులు డాక్టర్ తిరుమలరావు , నెల్లి రాంబాబు, శ్రీ శ్రీనివాస విద్యా సంస్థల డైరెక్టర్స్ పరుచూరి శ్రీనివాసరావు, పరుచూరి నీలిమ, శ్రీ శ్రీనివాస కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, కళాశాల ఇంచార్జ్ వంగ సురేష్ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ఇన్చార్జి విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర – ఉయ్యూరు : ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో పనిచేస్తుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపా ధ్యక్షులు మాజీ శాసన మండల సభ్యులు రాజే ంద్రప్రసాద్ అన్నారు. తొలి అడుగు కార్య క్రమంలో భాగంగా శనివారం స్థానిక 15వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ కార్య క్రమాలను వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాల వారు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు, వృద్ధులు,విద్యార్థులు, యువతకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతుండటంతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుందని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్య న్నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ , అబ్దుల్ కుద్దూస్, క్లస్టర్ ఇంచార్జి కూనపరెడ్డి శ్రీనివాసు, పదిహేడో వార్డు అధ్యక్షులు రాజులపాటి వెంకట్, సలీం, రాష్ట్ర సగర సాధికార కన్వీనర్ జంపన శ్రీనివాస్,మైనార్టీసెల్ రాష్ట్ర కార్య దర్శి సయ్యద్ అజ్మతుల్లా, బీసీ సెల్ రాష్ట్ర కార్య దర్శి రాజులపాటి ఫణి, శివాలయం చైర్మన్ కుటుంబ రావు, పార్టీ నాయకులు వంగవీటి శ్రీనివాస్ ప్రసాద్, రత్నం బుజ్జి, ప్రవీణ్, నజీర్, ఆరేపల్లి సుబ్బారావు, నాయకులు పాల్గొన్నారు.

విపత్తుల వేళ ప్రాణదాత భీష్మ

- తక్షణ వైద్య సేవల్లో ఇదో గేమ్ ఛేంజర్
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర - విజయవాడ : విపత్తుల సమయంలో తక్షణం వైద్య సేవలు అందించి మనుషుల ప్రాణాలను కాపాడే విషయంలో భారత్ హెల్త్ ఇనిషియేటివ్ ఫర్ సహయోగ్, హిత అండ్ మైత్రి భీష్మ గేమ్ ఛేంజర్ అని, సంక్షోభ సమయంలో ఆపదలో ఉన్నవారికి ఈ పోర్టబుల్ హాస్పిటల్ ప్రాణాలు నిలపడంలో కీలకపాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.భూకంపాలు, వరదలు, తుపాన్లు వంటి విపత్తుల సమయంలో యుద్ధప్రాతిపదికన అత్యవసర వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం భీష్మ ప్రాజెక్టును అభివృద్ధి చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా మంగళగిరి ఎయిమ్స్‌కు మూడు భీష్మ క్యూబ్స్ రాగా.. వీటికి సంబంధించి శనివారం జరిగిన ప్రదర్శన, వర్క్‌షాప్‌నకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తుల సమయంలో ఉపయోగించుకునేందుకు వీలుగా దేశ వ్యాప్తంగా గుర్తించిన వైద్య సంస్థల్లోనూ, ఎయిమ్స్‌ల్లోనూ భీష్మ క్యూబ్‌లను అందుబాటులో ఉంచారన్నారు. విపత్తుల సమయంలో అవసరమున్న చోటుకు చాలా తేలిగ్గా ఈ క్యూబ్‌ను తరలించి, వైద్య సేవలు అందించవచ్చని.. గోల్డెన్ హవర్‌లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు భీష్మ క్యూబ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ క్యూబ్‌లో ఆధునిక టెంట్లు, మినీ ఆపరేషన్ థియేటర్, మందులు, సర్జికల్ టూల్స్, అడ్వాన్స్‌డ్ మెడికల్ ఎక్విప్‌మెంట్ వంటివి ఉంటాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, రియల్ టైమ్ మానిటరింగ్ మిళితంగా ఈ భీష్మ వ్యవస్థ పనిచేస్తుందన్నారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌లకు ఈ వినూత్న భీష్మ వ్యవస్థ ప్రతీక అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

నున్న జడ్పీహెచ్ఎస్‌లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించారు. వ్యాయామోపాధ్యాయురాలు శ్రీలత ఆధ్వర్యంలో విద్యార్థులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠశాలను, పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా గ్రామస్థులు అభినందించారు.

నున్నలో డ్రైన్‌పై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటును నిలిపివేయండి

- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ కు నున్న వాసుల వినతి

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో స్థానిక చెరువు సెంటర్ నుంచి లైబ్రరీ వరకు వెళ్లే ప్రధాన రహదారి (పటమట బజార్)లో డ్రైన్‌పై ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తక్షణమే నిలుపుదల చేయాలని స్థానికులు ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు విన్నవించారు. లోఓల్టేజ్ సమస్య పేరుతో, ఇప్పటికే ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నప్పటికీ, మరో దానిని డ్రైన్‌పై ఏర్పాటు చేస్తున్నారని, అది స్థానికులకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎనికేపాడులోని ఎస్ ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాలలో ఎమ్మెల్యే యార్ల గడ్డ వెంకట్రావు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శనివారం వినతిపత్రం అందజేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేందుకు అటు గ్రామ పంచాయతీ, ఇటు విద్యుత్‌శాఖ అధికారుల అనుమతి లేకుండా నిర్మించిన దిమ్మను తొలగించేందుకు అధికారులు ప్రయత్నించగా, కొందరు ఎమ్మెల్యే పేరు చెప్పి అడ్డుకుంటున్నారని తెలిపారు. కొందరు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఫోన్ వచ్చిందని, దాని జోలికి వెళ్ల వద్దంటూ, నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని , ఈ విషయంలో తమకు స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈవిషయంలో స్థానికంగా ఉన్న కొందరు నాయకులు గ్రామ పంచాయతీ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ లోడ్ సామర్థ్యాన్ని పెంచటానికి బదులు కొత్తగా మరొకటి వేస్తున్నారని, అది పటమట బజార్ రోడ్డులో రాకపోకలు సాగించే వారికి ప్రమాదకరంగా ఉంటుందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసే డ్రైన్ పక్కనే కోదండ రామాలయానికి చెందిన వంటశాల ఉందని, అందులోకి వెళ్లేందుకు కూడా అది ఆటంకంగా ఉంటుందన్నారు. డ్రైన్‌పై దిమ్మ నిర్మించి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తే కాల్వలో సిల్ట్ తీయడం కూడా కష్టమని, అది పారిశుధ్య కార్మికులకు ప్రమాదకరంగా మారుతుందన్నారు. సమస్యను విన్న వెంటనే ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఎలక్ట్రికల్ డీఈఈని పిలిచి వివరణ కోరగా, ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణం వివాదస్పదంగా ఉందని చెప్పారు. ఏది ఏమైనా సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

రుద్రపాటిని సత్కరించిన వెలంపల్లి

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా 54వ డివిజన్ చెందిన రుద్రపాటి తేజ్ కుమార్ ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా తేజ్ కుమార్ ను శనివారం స్థానిక బ్రాహ్మణ వీధిలో గల వెలంపల్లి శ్రీనివాసరావు కార్యాలయం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రిస్టియన్ మైనార్టీ విభాగం సభ్యులు అందరూ పాల్గొని సన్మానించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వెల్లంపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని తేజ్ కుమార్ ని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నిబద్ధత గల కార్యకర్తలు అందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజల జీవితాలు చిన్న భిన్నం అయ్యాయన్నారు. వారి జీవితాలలో శాశ్వత వెలుగులు నింపాలంటే మరలా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రుద్రపాటి తేజ్ కుమార్ మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కల్పించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి వెలంపల్లి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి సాయి శక్తుల కృషి చేస్తామన్నారు. క్రిస్టియన్ మైనార్టీల సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు క్రిస్టియన్ మైనారిటీ విభాగం నాయకులు పాల్గొన్నారు.

విజయవాడలో టెక్నో స్పోర్ట్ స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్) : దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యాక్టివ్ వేర్ బ్రాండ్లను కస్టమర్లకు మరింత చేరువ చేసేందుకు టెక్నో స్పోర్ట్ ఆంధ్రప్రదేశ్‌లో తొలి ఎక్స్ క్లూజివ్ బ్రాండ్ ఔట్‌లెట్ విజయవాడలో ప్రారంభమైంది. విజయవాడ నగరంలోని మొగల్రాజపురంలో 1,800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ఔట్ లెట్‌ను శనివారం పలువురు ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టెక్నో స్పోర్ట్ సీనియర్ మేనేజర్ వివిఎం మెర్చంటైజర్ మోనిక, వీఎం మర్చంటైజర్ డేటా అనలిస్ట్ జ్యోతి మాట్లాడుతూ విజయవాడ క్రీడారంగ స్ఫూర్తికి గుండె వంటిదని, ఇటువంటి నగరంలో క్రీడాకారులు, ఫిట్‌నెస్ యాక్టివిటీస్ చేసే వారికి అవసరమైన బ్రాండెడ్ దుస్తులు, ఉపకరణాలు తమ ఔట్ లెట్ లో అందు బాటులో ఉన్నాయని చెప్పారు. అత్యుత్తమ ఇన్ క్లాస్, మేడ్ ఇన్ ఇండియా దుస్తులు అందుబాటులోకి తెచ్చామని, విజయవాడ, పరిసరాల వారిని ఇవి ఎంతగానో ఆకర్షిస్తాయని, ఉపకరిస్తాయని తెలిపారు. టెక్ స్పోర్ట్ ప్రారంభం సందర్భంగా దాదాపు విజయవాడ రన్నర్స్ సొసైటీ, అమరావతి సైకిల్ క్లబ్, క్యాపిటల్ సైకిల్ క్లబ్ నిర్వహించిన 5కే రన్ మారథాన్, సైక్లింగ్ ఈవెంట్ ఉత్సాహభరితంగా సాగాయని వివరించారు. ఈ కార్యక్రమంలో 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ప్రత్యేక స్పోర్ట్స్ ఈవెంట్లకు నాణ్యమైన టీ షర్టులను లోగోలతో సరఫరా చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఇది దేశంలో 14వ ఔట్ లెట్ అని, ఈ ఏడాది చివరికి 50 ఔట్ లెట్లు ప్రారంభించాలని టెక్ స్పోర్ట్ యాజమాన్యం నిర్ణయించిందని

స్వచ్ఛత వైపు ఒక అడుగేద్దాం : కమిషనర్

విశాలాంధ్ర - పెడన : స్వచ్ఛత వైపు ఒక అడుగు వేద్దామని పెడన మున్సిపల్ కమిషనర్ లింగం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలో మూడవ శనివారం పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ నిషేధం వంటి వాటిపై మున్సిపల్ కార్యాలయం నుండి బంటుమిల్లి రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బట్ట జ్ఞానకోటయ్య హై స్కూల్ విద్యార్థుల చేత అందరు స్వచ్ఛ్ ఆంధ్ర వైపు ఒక అడుగు వేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మానవాళికి ముప్పు అని అన్నారు. స్వచ్ఛత పరిశుభ్రత విషయంలో ప్రజలందరూ బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ర్యాలీలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య,మెప్మా మహిళలు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.

గొర్తి శ్రీనివాస చక్రవర్తి ఆధ్వర్యంలో అమ్మవారికి సారె సమర్పణ

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: ఆషాఢమాసం సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రి పై దుర్గమ్మకు సారె సమర్పించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొర్తి శ్రీనివాస చక్రవర్తి ఆధ్వర్యంలో 150 మంది మహిళల బృందం అమ్మవారికి సారె సమర్పించారు. దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో వైపు పయనించాలని ఆకాంక్షిస్తూ సారె సమర్పించడం జరిగిందన్నారు. ఇంద్రకీలాద్రి పై కొలువైన దుర్గమ్మను, ఇంటి ఆడపడుచుగా భావించి సారె సమర్పించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. సామాన్య భక్తులతో పాటు సేవా సమితులు, భక్త బృందాలతో పాటు ప్రముఖులు సైతం దుర్గమ్మను దర్శించుకుని, పవిత్ర సారెను సమర్పిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొర్తి శ్రీనివాస చక్రవర్తి ఆధ్వర్యంలో భక్తులు దుర్గమ్మకు సారె సమర్పించారు. సుమారు 150 మంది మహిళలు శ్రీనివాస చక్రవర్తి ఆధ్వర్యంలో అమ్మవారికి సారె సమర్పించేందుకు బయలుదేరారు. తొలుత దుర్గగుడి రాజగోపురం వద్ద కల అమ్మవారికి పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అక్కడ నుంచి కాలినడకన ఇంద్రకీలాద్రి కొండపైకి సారె తీసుకొని వెళ్లారు. అమ్మవారిని దర్శించుకొని, పవిత్ర సారెను సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అమ్మవారికి సారె సమర్పిస్తున్నట్లు తెలిపారు. మన ఇంటి ఆడబిడ్డకు సారె ఎలా ఇస్తామో, అదే విధంగా అమ్మవారిని మా ఇంటి ఆడబిడ్డగా భావించి సారె సమర్పిస్తున్నామని చెప్పారు. 40 రకాలు వస్తువులు తీసుకొని వచ్చామని అన్నారు. అమ్మవారి కృప దయ అందరి పై ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.